
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 28 , సెప్టెంబర్ 2024 16 పేజీలు



# ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం



2లో...

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి జానారెడ్డి

# చేజారుతున్న ప్రజా ధనం



**నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్న మైనింగ్ శాఖ**

- లోతైన విచారణ జరపాలని జిల్లా కలెక్టర్ ఆదేశం
- క్షేత్రస్థాయిలో వివరాల సేకరణలో నిమగ్నమైన అధికారులు
- ఉరుకులు, పరుగులు తీస్తున్న మైనింగ్ మాఫియా

2 లో..



భువనగిరి, ప్రభాతవార్త :

ఇతర శాఖలపై తోసేస్తూ మొక్కుబడిగా నోటీసులు ఇచ్చి మైనింగ్ శాఖ చేతులు దులుపుకుంటున్నట్లు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. వాస్తవంగా అనుమతులు పొందేది ఒక దగ్గర, మైనింగ్ తవ్వకాలు జరిపేది మరో చోట అని నిర్ధారణ అయినప్పటికి మొక్కుబడి జరిమానాలు విధిస్తూ దాటవేసే దోరణి అవలంభిస్తున్నారని మైనింగ్ శాఖపై ఆరోపణలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి.





2లో...

# రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

- ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో సైన్ బోర్డులు
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

ప్రభాతవార్త, సూర్యాపేట :

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెకన్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రోడ్డు భద్రత కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ తేజస్ జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్‌తో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. పోలీసు, రవాణా ఆర్ అండ్ బి, పంచాయితీరాజ్ జాతీయ రహదారుల సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఆర్టీసీ మొదలగు సంబంధిత అధికారులు పాల్గొని రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టవలసిన చర్యలపై చర్చించారు.



2 లో..

# సమయపాలన ఏది...?

- ఉదయం 10గంటలైనా విధులకు హాజరుకాని డాక్టర్లు
- వెనుకేసుకొస్తున్న అధికారులు
- రోగులకు తప్పని ఇక్కట్లు

ప్రభాతవార్త - నల్లగొండ :

వైదులు సమయపాలన పాటించకపోవడంతో ప్రభుత దవాఖానకు వచ్చే రోగులు అవస్థలు పడుతున్నారు. ఉదయం 10గంటలు దాటినా కొందరు డాక్టర్లు విధులకు హాజరు కాకపోవడంతో రోగులకు సరైన వైద్య సమయానికి అందడం లేదు. జిల్లా కేంద్రంలో ఉన్న వైద్యవిధాన పరిషత్ దవాఖాన ప్రస్తుతం జిల్లా దవాఖానగా రూపాంతరం చెందింది.

# పాసు పుస్తకాలు అందేదెప్పుడో..?

గుండాల ప్రభాతవార్త:

ధరణి వెబ్సైట్ ద్వారా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిత్యం పదుల సంఖ్యలో భూరిజిస్ట్రేషన్లు జరుగుతూనే ఉన్నాయి. ఆగస్టు మొదటి వారంలో భూముల మార్కెట్ విలువలు ప్రభుత్వం పెంచుతుందన్న వార్తలు వచ్చిన నేపథ్యంలో అనేకమంది దొరికిన చోట్ల అప్పులు చేసి పట్టాల మార్పిడి చేసుకున్నారు.రిజిస్ట్రేషన్ చేసుకుని ముచ్చటగా మూడు నెలలు గడిచిపోతున రైతుల దరికి చేరాల్సిన పట్టాదారు పాసు పుస్తకాలు చుట్టూ చెప్పులు అరిగేలా అనేక మంది రైతు కుటుంబాల సభ్యులు తిరుగుతూనే ఉన్నారు.

2లో...



# మహిళలకు భారీ షాక్..!!

- బతుకమ్మ చీరలు లేనట్లే...!
- ఉగాదికి ఇచ్చే ఆలోచనలో సర్కార్...!!



2 లో..

ప్రభాతవార్త - నల్లగొండ :

గత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు ఏటా బతుకమ్మ చీరలను పంచిపెట్టేది. కాంగ్రెస్ కూడా అలాగే పంచుతామని చెప్పింది. ఈ సంవత్సరం బతుకమ్మ చీర పొందాలని ప్లాన్ చేసుకుంటున్నారా? అయితే మీ కల తీరకపోవచ్చు. ఎందుకంటే తెలంగాణ ప్రభుత్వం ఈ సంవత్సరం బతుకమ్మ చీరలను ఉచితంగా ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ఇందుకు కారణం ప్రభుత్వం కాదు. రాష్ట్రంలో పరిస్థితులు అందుకు కారణం అవుతున్నాయి. ప్రభుత్వం అర్హురాలైన ప్రతి మహిళకు రెండు చీరలు ఇచ్చేలా ప్లాన్ చేసింది.



-జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

# ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలు ప్రశంసనీయం

9లో...

## చేజారుతున్న ప్రజాధనం

భువనగిరి, ప్రభాతవార్త :

ఇతర శాఖలపై తోసేస్తూ మొక్కుబడిగా నోటీసులు ఇచ్చి మైనింగ్ శాఖ చేతులు దులుపుకుంటున్నట్లు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. వాస్తవంగా అనుమతులు పొందేది ఒక దగ్గర, మైనింగ్ తవ్వకాలు జరిపేది మరో చోట అని నిర్ధారణ అయినప్పటికి మొక్కుబడి జరిమానాలు విధిస్తూ దాటవేసే దోరణి అవలంభిస్తున్నారని మైనింగ్ శాఖపై ఆరోపణలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. కోట్లాది రూపాయలు విలువ చేసే మైనింగ్ సంపద యాదాద్రి జిల్లాలో ఉండడంతో అనేక మంది ఈ జిల్లాపై కన్నేసి గత దశాబ్ధకాలంగా గుట్టలను తొలిచేస్తూనే ఉన్నారు. ప్రభుత్వానికి చెందాల్సిన కోట్లాది రూపాయల రాయాల్టీని ఎగవేస్తూ తమ వ్యాపారాలను మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్న అక్రమార్కులపై కొరడా జలిపించాల్సిన మైనింగ్ శాఖ ఇతర శాఖలపై నెట్టేస్తూ మొక్కుబడి నోటీసులు ఇస్తూ జిల్లా ఉన్నతాధికారులతో పాటు రాష్ట్ర మైనింగ్ అధికారులకు తప్పుడు నివేదికలు చేరవేస్తున్నారన్న విమర్శలు, ఆరోపణలు లేకపోలేదు. ఇదిలా ఉండగా ... కోట్లాది రూపాయల విలువ చేసే మైనింగ్‌ను గుట్టల నుంచి అడ్డగోలుగా కరగదీస్తున్న తమకు ఫిర్యాదులు రావడం లేదంటూ రెవెన్యూ శాఖపై తప్పులను నెట్టేస్తూ కుర్చీలకే పరిమితం అవుతున్నారే తప్ప ప్రభుత్వానికి చెందాల్సిన సీనియరైజ్, రాయాల్టీని కాపాడలేకపోతున్నారని జిల్లా పరిధిలోని కొంతమంది ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు నేరుగా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు చేసిన సంఘటనలు సైతం లేకపోలేదు. అయినా మైనింగ్ శాఖ ఎక్కడైతే అనుమతి పొంది నిబంధనలకు విరుద్ధంగా మరోచోట క్రషర్‌లు, మైనింగ్ నిర్వహిస్తున్న చోటుకు వెళ్ళకుండా క్వారీలు నిర్వాహకులు చెప్పిందే వాస్తవగణాంకాలు అంటూ మొక్కుబడి రాయల్టీని తీసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి రావాల్సిన ఆదాయానికి కణం వేస్తున్నారని గత కొంతకాలంగా ఆరోపణలు లేకపోలేదు. కాగా ... యాదాద్రి భువనగిరి జిల్లాలో 150 మైనింగ్, క్రషర్ కేంద్రాలు కొనసాగుతున్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నప్పటికి క్షేత్రస్థాయిలో ఏ క్వారీ, ఏ క్రషర్, ఏ సర్వే నెంబర్ నుంచి అనుమతులు పొందారో ఎంత మొత్తానికి రాయల్టీ చెల్లిస్తున్నారో క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయకుండా కార్యాలయాలలోనే క్వారీ నిర్వాహకులతో లోపాయికారికంగా బేరాసారాలు కుదుర్చుకుని చూసి, చూడనట్లు వ్యవహరిస్తున్నారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా బొమ్మలరామారం, భూధాన్‌పోచంపల్లి మండలాల్లో క్రషర్ నిర్వాహకులు నిబంధనలకు తూట్లు పొడుస్తూ ప్రమాణికలు పాటించకుండా అడ్డదార్లు తొక్కుతుండడంతో క్రషర్‌లకు సమీపంలోనే పల్లె ప్రజానీకం కాలుష్య కోరల్లో కొట్టుమిట్టాడుతున్నారని సోమవారం ఏకంగా జిల్లా పరిధిలోని ప్రజాపోరాట సమితి ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు చేశారు. ఇదిలా ఉండగా ... ఎక్కడ తమ అవకతవకల బాగోతం వెలుగులోకి వస్తాయోనని క్రషర్ నిర్వాహకులతో రాజీ కుదుర్చుకున్న ప్రయత్నాలు ముమ్మరం చేయడంతో పాటు మొక్కుబడి నోటీసులు మైనింగ్ శాఖ జారీ చేసినట్లు సమాచారం. ఇలా జిల్లా వ్యాప్తంగా సుమారుగా 30 మంది మైనింగ్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తుంది. జిల్లాలో ఆహ్లాదకరమైన ప్రకృతి వన సంపదలను నిబంధనలకు తూట్లు పొడుస్తూ అడ్డగోలుగా గుట్టలను తొలిచేస్తుంటే సమస్య మాదికాదంటూ మైనింగ్ శాఖ చేతులు దులుపుకుంటే స్థానికంగా వాటిని కాపాడి అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాల్సిన రెవెన్యూ శాఖ సైతం బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అధికారికంగా అనుమతులు పొంది ఎక్కడ మైనింగ్, క్రషర్‌లు నిర్వహిస్తున్నారో క్షేత్రస్థాయిలో సమగ్రమైన విచారణ జరిపిస్తే బినామీల బాగోతాలతో పాటు ప్రభుత్వానికి చెందాల్సిన రాయల్టీని ఎగవేస్తున్న అక్రమార్కుల బండారం వెలుగులోకి వచ్చే అవకాశాలు లేకపోలేదు.

## పాసు పుస్తకాలు అందేదెప్పుడో..?

గుండాల ప్రభాతవార్త:

**మొదటి పేజీ తరువాయి:** ఇదిలా ఉండగా డూప్లికేట్ పాస్ పుస్తకాల కోసం మీ శివ కేంద్రాలు డబ్బులు చెల్లించి దరఖాస్తులు చేసుకున్న రైతులు సైతం మీ సేవ కేంద్రం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. రుణమాఫీ, పంట రుణాలు, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, రైతు బీమా, విత్తనాలు, ఎరువులు రాయితీలు, యంత్ర పరికరాలు, పాడిపశువులు పంపిణీకి పట్టాదారు పాసు పుస్తకమే ప్రామాణికం, ఉద్యాన పంటలకు ఉపయోగించే బిందు, తుంపర, పాలీ హౌజ్‌లకు సంబంధించి సామాగ్రి రాయితీపై మంజూరు కోసం పట్టాదారు పాస్ పుస్తకాలు చూపించాల్సి ఉంటుంది. వాస్తవానికి రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతు చిరునామాకు సీసీఎల్ఏ(భూ పరిపాలన ముఖ్య కమిషనర్) రిజిస్ట్రేషన్ చేసుకున్న 15 రోజుల్లో రిజిస్టర్ పోస్టులో రైతు ఇంటికి పాస్ పుస్తకాలు రావాల్సి చేరాల్సి ఉంది. భూమి రిజిస్ట్రేషన్ చేసే సమయంలోనే పోస్టల్ ఛారీనరుఖలు కలిపి రైతుల నుంచి ప్రభుత్వం చాలాన్ల రూపకంగా మీ సేవ కేంద్రాల్లోనే వసూలు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా జిల్లాలో ఏ మండలాన్ని జిల్లా ఉన్నతాధికారులు తనిఖీలు చేస్తున్న సందర్భంగా చేసుకొని నెలలు గడిచిపోతున్న తమకు పట్టదారు పాస్ పుస్తకాలు అందడం లేదని పలువురు రైతులు గోడు వెళ్లబోసుకుంటున్న సంఘటనలు సైతం లేకపోలేదు. భూములను మార్పిడి చేసుకుని పంట రుణాలు పొందుదామని కలలుగన్న అన్నదాతల ఆశలు పట్టాదారు పాస్ పుస్తకాలు లేక అడియాశలుగానే మిగిలిపోతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారుగా 10 వేలకు పైచిలుకు పట్టదార్ పాస్ పుస్తకాలు రైతులకు గత మూడు నెలలుగా చేరాల్సి ఉన్నట్లు తెలుస్తుంది. బ్యాంకులో నుంచి పంట రుణాలు పొందాలంటే కచ్చితంగా పట్టాదారు పాస్ పుస్తకాన్ని బ్యాంకులలో తాకట్టు పెట్టాల్సి ఉంటుంది. దీర్ఘకాలిక రుణాలు పొందాలంటే కచ్చితంగా ఈ బ్యాంకునైనా రైతుల పట్టాదారు పాస్ పుస్తకాలు బ్యాంకులోనే పెట్టుకుంటేనే రైతులకు రుణాలు మంజూరు చేస్తుంది. రైతులకు పాస్ పుస్తకాలు లేకపోవడంతో చేతిలో సేద్యానికి చిల్లి గవ్వలేక దొరికిన చోట అప్పు చేసి సేద్యాన్ని ముందుకు తీసుకపోవల్సిన అవసరం క్షేత్రస్థాయిలో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. గతంలో భూముల పట్టాలు మార్పిడి చేసుకున్న నెల రోజుల్లోపు రైతుల ఇంటికి పోస్టల్ శాఖ ద్వారా పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు అందేవి. గత మూడు నెలలుగా జిల్లాలో అనేక మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందకపోతుండంతో నిత్యం పోస్టల్, రెవెన్యూ శాఖ అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాల్సిన దుస్థితి నెలకొన్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని పలువురు లబ్ధిదారులు తమ ఆవేదనను వెలిబుచ్చుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ముచ్చటగా మూడు నెలలుగా నిలిచిపోయిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులందరికీ చేరేలా ఏ మేరకు చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే.

## సమయపాలన ఏది...?

ప్రభాతవార్త - నల్లగొండ :

**మొదటి పేజీ తరువాయి:** అందుకు అవసరమైన సౌకర్యాలు కేసీఆర్ సర్కార్ కల్పించింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉన్న సౌకర్యాలను వినియోగించుకోలేని పరిస్థితి నెలకొన్నది. ప్రతి రోజు రూ.600 నుంచి రూ.700 వరకు ఓపీ ఉంటుంది. 100 నుంచి 150దాక ఇన్‌పేషెంట్లు ఉంటున్నారు. అయితే ప్రస్తుతం జిల్లా దవాఖానగా ఏర్పాటు కావడంతో పాటు త్వరలో మెడికల్ కళాశాల ప్రారంభం అవుతుండడంతో మెడికల్ కళాశాల కోసం అవసరమైన సిబ్బందిని ప్రభుత్వం నియమించింది. వీరితో పాటు ప్రస్తుత దవాఖానలో స్టాఫ్ నర్సులు ఉండగా మెడికల్ కళాశాల కోసం మరో కొంతమంది సిబ్బంది తీసుకున్నారు. అయితే తీసుకున్న వైద్య సిబ్బందిలో సగభాగం వైద్యులు సరైన సమయానికి విధులకు రాకపోవడంతో రోగులు డాక్టర్ల కోసం ఎదురు చేస్తున్నారు. శుక్రవారం వార్త జిలా దవాఖానను ఉదయం 10గంటలకు సందర్శించిన సమయంలో సూపరింటెండెంట్, ఆర్ఎం వారి స్థానాల్లో లేకపోవడం గమనార్హం. వారే సరైన సమయానికి రాకుంటే కింది స్థాయి డాక్టర్లు, సిబ్బంది ఏలా హాజరవుతారనేది రోగుల ప్రశ్న.

**పత్తాలేని డాక్టర్లు...**

ఉదయం 9.30గంటల తరువాత డాక్టర్ల గదులను పరిశీలిస్తే విధులకు హాజరు కాలదే. మందుల స్టోర్ గది తెరవలేదు. అయితే నర్సులు అందుబాటలో ఉండడంతో రోగులకు కొంత ఉపశమనం కలిగించే అంశం. రోగులకు పరీక్షలు దవాఖానల్లో చేస్తున్నా రిజల్ట్ ఆలస్యం అవుతున్నంది. మందులు అందుబాటులో ఉన్నా రోగులకు అరకొర మందులు మాత్రమే ఇస్తున్నారు.

**ప్రైవేట్ ఆసుపత్రిలో గడుపుతూ...**

నల్లగొండ జిల్లాకు పెద్ద దిక్కుగా ఉన్నా ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్‌లు సమయపాలన పాటించలేక కొందరు డాక్టర్‌లు తమ సొంతంగా ప్రైవేట్ ఆసుపత్రిలో ఎక్కువగా గడుపుతూ జిల్లాలోని రోగులకు సరైన చికిత్స అందించలేక పోవడమే కాకుండా తమ ప్రైవేట్ ఆసుపత్రిలో రోగులు వచ్చేలా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

**మాకు పెళ్లాం పిల్లలు లేరా....**

కాగా ఆసుపత్రికి ఆలస్యంగా వచ్చిన సిబ్బంది రోగలుపై మండిపడుతూ ఉదయాన్నే రావటానికి మాకు పెళ్లాం పిల్లలు లేరా అంటూ మండిపడుతున్నారని సమాచారం. మీలాగా ప్రొద్దున లేవగానే రావాలంటే సాధ్యం కాదని, ఫోన్లు చేస్తూ ఎందుకు విసిగిస్తున్నారని సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేసినట్లు రోగులు పేర్కొన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్న ఆసుపత్రి సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకొని ఆసుపత్రి 24గంటల పాటు తెరచి ఉంచేలా చూడాలని చుట్టుపక్క గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బంది చర్యలు

ప్రభాతవార్త, సూర్యాపేట :

**మొదటి పేజీ తరువాయి:** జిల్లా మీదుగా ప్రధాన జాతీయ రహదారు వెళ్తుండటం వల్ల తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, వాటికి ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో హైవేపై 37 బ్లాక్ స్పాట్లను, హాని జరిగే ప్రదేశాలను గుర్తించడం జరిగిందని 22 స్థానాలు నేషనల్ హైవే అథారిటీ 65 అధికారి పరిధిలోకి వస్తాయని, ఇక్కడ ప్రమాదాలు జరగకుండా ఈ ప్రదేశాలను గుర్తించడం జరిగిందని 22 స్థానాలు నేషనల్ హైవే అథారిటీ 65 అధికారి పరిధిలోకి వస్తాయని ఇక్కడ ప్రమాదాలు జరగకుండా ఈ ప్రదేశాలలో రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఎన్ హెచ్ 65 అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సూర్యాపేట ఆర్డీవో ఈ 20 మిగిలిన స్థలాలను ఎన్‌హెచ్ అధికారులతో కలిసి క్షేత్ర పరిశీలన చేసి నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్.హెచ్ 167 మరియు 365 లకు సంబంధించి 5 ప్రదేశాలలో బ్లాక్ స్పాట్లు గుర్తించడం జరిగిందని వాటికి లైటింగ్ ఏర్పాట్లు సూచిక బోర్డులు పెట్టాలని తెలిపారు. జిల్లాలో ప్రమాద పరిష్కార బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు దీనిలో ఒక పోలీస్ అధికారి, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్, ఎన్‌హెచ్ఏఐ అధికారి, ఆర్ అండ్ బి అధికారి, పంచాయతీ రాజ్ అధికారి ఆర్టీసి డిపో మేనేజర్, మున్సిపల్ కమిషనర్, మండల స్థాయి అధికారి వీరు వారి పరిధిలోని రోడ్లను పరిశీలిస్తూ నివేదిక అందజేయాలని తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రోడ్లు దెబ్బతిన్నాయని పట్టణ రోడ్లను మరియు ఇంటర్నల్ రోడ్లను తాత్కాలిక ప్యాచ్‌ల కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో వాహన దారులకు అప్రమత్తం చేసేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత, ఎన్‌హెచ్ఐ 365 బిబి డిప్యూటీ మేనేజర్ రాహుల్, ఎన్‌హెచ్ 65 మేనేజర్ టెక్ రాధాశ్యాం షైనీ, ఇంజనీరింగ్ నాగకృష్ణ, ఈఈ పి ఆర్ మాధవి, ఆర్డీవో సూర్యాపేట వేణు మాధవరావు, మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్, కోదాడ మున్సిపల్ కమీషనర్ సిహెచ్ రమాదేవి, హుజుర్‌నగర్ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి, ఇంట్రా ఈఈ శ్రీనివాసరావు, రవాణా శాఖ అధికారి సురేష్ రెడ్డి, నేషనల్ హైవేస్ 65 ఈఈ ప్రవీణ్ రెడ్డి, పి.ఆర్.డి.ఈ ఈ. వెంకటయ్య, డీఎంహెచ్‌వో కూటాచలం, సీ సెక్షన్ సూపరెండెంట్ శ్రీనివాసరావు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలకు భారీ షాక్...

ప్రభాతవార్త - నల్లగొండ :

### బతుకుమ్మ చీరల పథకం....

**మొదటి పేజీ తరువాయి:** గత బీఆర్ఎస్ ప్రభుత్వానిది కాబట్టి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేస్తుంది. ఐతే చీరల పంపిణీ మాత్రం కొనసాగిస్తామని, స్వయం, సహాయక బృందాల్లోని మహిళలకు ప్రతి సంవత్సరం రెండు చొప్పున చీరలు అందిస్తామని, మరింత ఎక్కువ క్వాలిటీ ఉన్నవి ఇస్తామని సెప్టెంబర్ 9న హైదరాబాద్‌లో జరిగిన జాతీయ చేనేత సాంకేతిక సంస్థ ప్రారంభోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డు కలిగిన ప్రతి మహిళకు ఏటా బతుకమ్మ చీరను ఇచ్చింది. 18ఏళ్లు నిండిన వారికి ఇచ్చింది. ఐతే కాంగ్రెస్ ప్రభుత్వం రెండేసి చీరలు ఇవ్వాలనే నిర్ణయం తీసుకోవడంతో ఇప్పటికిప్పుడు అన్ని రెడి చేసి ఇవ్వడం కుదరదని నేతన్నలు చెబుతున్నారు. వచ్చే నెలలో బతుకమ్మ పండుగ ఉండటంతో అంత తక్కువ సమయంలో ఇన్న చీరలు తయారు చేయడం కష్టం అంటున్నారు. అందువల్ల ఈసారి బతుకమ్మ పండుగకు చీరలు ఇవ్వరని సమాచారం. ఇప్పుడు ఇవ్వకపోతే ఎప్పుడు ఇస్తారో అనేది నెక్స్ వచ్చే ప్రశ్న నేతన్నలకు ప్రభుత్వం ఇప్పుడు ఆర్డర్ ఇస్తే ఆరు నెలల్లో శారీస్ ప్రభుత్వం చేతికి వచ్చేటప్పటికి మార్చి అయిపోతుంది. మార్చిలో పండుగ అంటే మార్చి 30న ఉగాది ఉంది. అప్పుడు ఉగాదికి ఈ చీరలను ఇచ్చే అవకాశం ఉంటుంది. మహిళలకు ఉగాదికి ఈ చీరలు ఇస్తే ఈ సంవత్సరం చీరలు లేనట్లే అవుతుంది. ఐతే ప్రభుత్వాల లెక్కలన్నీ ఆర్థిక సంవత్సరం ఆధారంగా ఉంటాయి. ఆర్థిక సంవత్సరం 2025మార్చి 31 నాటికి ముగుస్తుంది. కాబట్టి ఆ లోపు ఇవ్వాల్సి ఉంటుంది. లేదంటే ఇక ఈ ఆర్థిక సంవత్సరానికి లేనట్లు అవుతుంది. అందువల్ల ప్రభుత్వం ఉగాదికి ఇచ్చే చాన్స్ ఉందని అంటున్నారు. ఐతే నాణ్యమైన చీరలు అది కూడా రెండేసి ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం పట్ల మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆలస్యమైనా పర్లేదు అంటున్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం

నిడమనూరు, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:

నిడమనూరు మండలం బొక్కమంతలపహాడ్ గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మాజీ సీఎల్పీ నేత, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. నిడమనూరు మండలం బొక్కమంతలపహాడ్ గ్రామంలో పుట్టా ప్రభాకర్‌రెడ్డి (యుఎస్ఏ) జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు, మిత్ర బృందం సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని యడవెల్లి రంగశాయిరెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. శంకర నేత్రాలయ కంటి వైద్యశాల వారు వైద్య శిబిరాన్ని చేపట్టి కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరానికి మాజీ మంత్రి వర్యులు కుందూరు జానారెడ్డి, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్‌రెడ్డి, స్థానిక శాసన సభ్యులు కుందూరు జయవీర్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ వైద్య శిబిరం ఈ నెల 27 నుంచి అక్టోబరు 4వ తేది వరకు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్‌నాయక్, తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, లింగారెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, వల్లబ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంకతి సత్యం, కొండా శ్రీనివాసరెడ్డి, శివ మారయ్య, మంజుల, శ్రీనివాస్, నూకల వెంకట్‌రెడ్డి, మేరెడ్డి వెంకటరమణ, వల్లబ్‌రెడ్డి, వంశీ, మల్లారెడ్డి, నరేందర్‌రెడ్డి, శివ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ తొలిమలి దశల పోరు కెరటం లక్ష్మణ్ బాపూజీ





**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 27:**
తెలంగాణ తొలిమలి దశల పోరు కెరటం, మూడు తరాల ఉద్యమ నాయకుడు అచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు అన్నారు. శుక్రవారం హాలియాలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద, సెంటర్‌లోని గాంధీ విగ్రహం వద్ద కొండా లక్ష్మన్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో జవ్వాజి వెంకటేశ్వర్లు, గద్దె నాగరాజు, పోషం శ్రీనివాస్‌గౌడ్, అవుతా సైదులు, డాక్టర్ సూర్యనారాయణ, గోపిశెట్టి సైదులు, బండి రమేష్,. రాపోలు రాము, రావిరాల లక్ష్మినారాయణ, గంజి రాములు, బాలస్వామి, తిరుపతి, స్వామి, మదు, గణేష్, నరేష్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపాల్ కార్యాలయంలో:** హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపాల్ కమీషనర్ రామదుర్గారెడ్డి, కౌన్సిలర్లు అన్నెపాక శ్రీనివాస్, దేపావత్ ప్రసాద్, మేనేజర్ అబ్దుల్ రషీద్, అర్‌వోడీ శ్రీధర్‌రెడ్డి, మున్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పద్మశాలి సంఘం అధ్వర్యంలో:** హాలియా పట్టణ పద్మశాలి సంఘం అధ్వర్యంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘంన అధ్యక్షులు కుకుడాల అంజనేయులు, నామని సుధాకర్, కొంగరి రమణయ్య, శ్రీనివాస్, చెరుపల్లి ముత్యాలు, కొంగరి రవి, యాదగిరి, శివ, లక్ష్మినారాయణ, గడ్డం కృష్ణ, గడ్డం లింగయ్య, శ్రీను, సుమన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**ఉద్యోగుల సమాఖ్య అధ్వర్యంలో:** నాగార్జునసాగర్ నియోజకవర్గ ఉద్యోగ సమాఖ్య అద్వర్యంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పేరూరు దేవాలయ చైర్మన్ రిక్కల కొండారెడ్డి, ఎంఈఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు అడెపు శివ, కుంభంపాటి లక్ష్మణ్, చనగళ్ల ఎల్లయ్య, రిక్కల వెంకట్‌రెడ్డి, గోవింద్, లక్ష్మణ్, అడెపు శివకుమార్, మందా సైదులురావుగౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాభివృద్ధిలో మండలాన్ని ముందజలో ఉంచడానికి కృషి

ః ఎమ్ఈవో కృష్ణమూర్తి




**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 27:** అక్షరాభివృద్ధిలో అనుముల మండలాన్ని ముందజలో ఉంచడానికి కృషి చేస్తానని అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం అనుముల మండల నూతన మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించి అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, మెరుగైన విద్యను అందించంఏదుకు పాటుపడతానన్నారు. ఈసందర్భంగా పీఅర్‌టీయు, యూటీఎఫ్, తపస్, అర్యవైశ్య సంఘ నేతలు వారిని శాలు వాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎమ్స్ ముచ్చర్ల శ్రీనివాస్, సాజిద్‌అలీ, నాగిరెడ్డి, దాస వెంకన్న, ప్రకాష్, కరుము వెంకటరమణారెడ్డి, పీఅర్‌టీయు నాయకులు మంచికంటి మధుసూదన్, చెన్ను వెంకట్‌రెడ్డి, యూటీఎఫ్ నేతలు పెరుమాళ్ల వెంకటేశం, చింతపల్లి రవీందర్, తపస్ నేతలు రాజశేఖర్, రేపా అశోక్, అర్యవైశ్య నేతలు చీదళ్ల లింగయ్య, తేలపోలు శేఖర్, వెంపటి శ్రీనివాస్, కొండూరు గణేష్, పీడీ వెంకట్‌రాంరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పీపల్స్ ప్లాజా ఎగ్జిబిషన్‌లో పుట్టపాక చేనేత చీరల ప్రదర్శన

*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*

హైద్రాబాద్‌లోని పీపల్స్ ప్లాజాలో నిర్వహించిన ఎగ్జిబిషన్‌లో పుట్టపాక ఖుషి శ్రీ టైం,డై హ్యాండ్లూమ్స్ ఇక్కత్ తయారీ చేనేత వస్త్ర ప్రదర్శన నిర్వహించారు. పుట్టపాకలో తయారు చేసిన తేలియా, రుమాల్, సిల్క్ చీరెలు, ఫ్యాబ్రిక్ డ్రెస్ మెటీరియల్స్, దుప్పట, డబుల్ ఇక్కత్, సారీస్, సికో, సిల్క్, ఫ్యాబ్రిక్ ఇక్కత్ టాప్స్ వస్త్రాల ప్రదర్శన నిర్వహించారు. ఎగ్జిబిషన్‌లో గజం స్వప్న, గడ్డం వెంకటయ్య, గజం శ్రావణ్‌కుమార్ తదితరులున్నారు.



## గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు

*తిరుమలగిరి 27 ప్రభాతవార్త*



గర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని తొండ గ్రామం వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే బిల్లి తరుణ్‌కుమార్. తండ్రి శ్రీహరి తన ద్విచక్ర వాహనం మీద మహబూబాబాద్ నుండి చౌటుప్పల్‌కు వెళ్తుండగా మార్గ మధ్యలో తొండ గ్రామం దగ్గర గుర్తు తెలియని టాటా ఏసి వాహనం ఢీకొట్టడంతో తన కుడి కాలు విరిగింది. సమాచారాన్ని అందుకున్న 108 కొడకండ్ల అంబులెన్స్ తక్షణమే ఘటన స్థలానికి చేరుకోని క్షతగాత్రునికి ప్రథమ చికిత్స అందజేస్తూ వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. తక్షణమే స్పందించి ప్రాణాలను కాపాడినందుకు వారి కుటుంబీకులు ఈఎంటి ప్రశాంత్, పైలెట్ రాజ్‌కుమార్‌ను అభినందించారు.

## యువతకు స్థానిక పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలి

*బీబీనగర్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*



బీబీనగర్ పరిసర ప్రాంతాల్లోని పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో పరిశ్రమల యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తున్నాయని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం అన్నారు. శుక్రవారం మండల ఉపాధ్యక్షులు మంద కిరణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో వారు మాట్లాడుతూ అనేక మంది యువత ఉన్నత చదువులు చదివి ఉద్యోగ ఉపాధి అవకావాలు లేక ఇతర ప్రాంతలకు వెళ్లి చాలీ చాలని వేతనాలతో ఉద్యోగాలు చేస్తున్న వస్తున్న వేతనంతో కుటుంబాలు గడవక అనేక మంది ఇబ్బందులు పడుతునాన్రని, మండలంలో అనేక పరిశ్రమలు ఉన్నా ఉపాధి కరువైందన్నారు. స్థానిక యువతకు 75 శాతం ఉపాధి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక యువతను పక్కనబెట్టి బీహార్, ఓరిస్సా, మధ్యప్రదేశ్, బెంగాల్ ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులను తీసుకువచ్చి తక్కువ వేతనాలతో పని చేయిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి బండారు శ్రావణ్, ఉపాధ్యక్షులు మంద కిరణ్‌కుమార్, బండారు భాను, ఓవల్దాస్ శ్రావణ్, బానోతు వినోద్, సంజీవ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఘోర రోడ్డు ప్రమాదం

..రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీ,ఇరువురు దుర్మరణం



**మునుగోడు,27సెప్టెంబర్,ప్రభాతవార్త:** మునుగోడు మండల పరిధిలోని చొల్లేడు, కమ్మగూడెం మద్యలో రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీ కొని ఇరువురు వ్యక్తులు దుర్మరణం పాలైన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం సాయంత్రం చొల్లేడు, కమ్మగూడెం రోడ్డు వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో ఆయా వాహనాలను నడుపుతున్న ఇరువురు వ్యక్తులు మృతి చెందినట్లు మునుగోడు గ్రామానికి చెందిన రేవల్లి నాగరాజు(19) ,మర్రిగూడెం మండలం ,నర్సిరెడ్డి గూడెంకు చెందిన కీలుకత్తుల ఆంజనేయులు (23) గా గుర్తించినట్లు ,బొమ్మగోని నరేష్ అనే మరో వ్యక్తికి గాయాలు అయి,అతని పరిస్థితి విషయమంగా తెలిపారు.క్షతగాత్రుడిని 108లో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

*మునగాల ప్రభాతవార్త:*



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మాదారంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదు నుండి విజయవాడ వెళ్తున్న వాహనం అదుపుతప్పడంతో మాదారం వద్ద పక్కనే ఉన్నటువంటి ఇన్ఫరాడ్లకు ఢీ కొట్టడం జరిగింది. దీంట్లో ఉన్నటువంటి విజయవాడకు చెందిన రాజవరపు రాంబాబు(57) అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ఈ ప్రమాదంలో అతని భార్య రమణ గాయాలు కాగా డ్రైవర్ మరో వ్యక్తి గాయాలపాలయ్యారు. ఈ మేరకు మృతుని భార్య రమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## ఎక్సైజ్ దాడులు, 2 కేసులు నమోదు

– 15 లీటర్ల సారా, 2 ద్విచక్ర వాహనాల స్వాధీనం



**హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటుసారా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 15 లీటర్ల సారా, 2 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని 2 కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ జిన్న నాగార్జునరెడ్డి శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మఠంపల్లి మండలం కొత్త తండా కు చెందిన బానోతు లక్య తన ద్విచక్ర వాహనంపై 7 లీటర్ల సారా తరలిస్తుండగా మీగడంపాడు వద్ద పట్టుకొని కేసు నమోదు చేశామన్నారు. అదేవిధంగా పాలకీడు మండలం కల్మట్‌తండాకు చెందిన రూపావత్ బద్య తన ద్విచక్ర వాహనంపై సుమారు 8 లీటర్ల సారా తరలిస్తుండగా కల్మట్‌తండా శివారులో పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ వెనెన్నల, సిబ్బంది నాగయ్య, నాగరాజు, రవికుమార్, బాలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

## కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌తో ఇక్కట్లు

నడిగూడెం,సెప్టెంబర్27,ప్రభాతవార్త :



మండలంలోని కరివిరాల గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి ఇబ్బందు లకు గురవుతున్నారు. వారం రోజులు అయినా కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయకపోవడం అన్యాయమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో 4 విద్యుత్ మోటార్లు పని చేయడం లేదని అన్నారు. 50 శాతానికి పైగా గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని అన్నారు. ట్యాంకర్ల ద్వారా నీటిని తెచ్చుకునే పరిస్థితి నెలకొందని అన్నారు. సంబంధిత అధికారులకు విన్నవించినప్పటికి స్పందన కొరవడిందన్నారు. కొందరు పైసలు వెచ్చించి మంచినీటిని కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. అధికారులు స్పందించి వెంటనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మత్తులు జరిపించాలని విద్యుత్ సరఫరాను పునఃరుద్దరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను సాధించాలి

కోదాడ ప్రభాతవార్త:



ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ నిస్వార్థ సేవలు స్ఫూర్తిదాయకమని బీఆర్ఎస్ పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్ అన్నారు. శుక్రవారం పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి దశ, మలిదశ ఉద్యమకారుడు ప్రత్యేక తెలంగాణ కోసం నిరంతరం తపించి సర్వస్వం ధారబోసిన త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు అందించారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. వారిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు ఎండీ ఇమ్రాన్, పిట్టల భాగ్యమ్మ, సుంకర అభిధర్ నాయుడు, సంగిశెట్టి గోపాల్, కాసాని మల్లయ్య, చలిగంటి వెంకట్, గొర్రె రాజేష్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకు మూలస్థంబాలు కార్యకర్తలు

నడిగూడెం,సెప్టెంబర్27,ప్రభాతవార్త :



పార్టీకు కార్యకర్తలే మూల స్థంబాలని పార్టీ బలోపేతం కార్యకర్తలపై ఆధారపడి ఉందని మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏపూరి సుధీర్ అన్నారు. నడిగూడెంకు చెందిన కాంగ్రెస్ నాయకుడు దున్న రమేష్ 22వ వర్ధంతిని శుక్రవారం మండల కేంద్రమైన నడిగూడెంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన స్మారక స్తూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నీతి నిజాయితీగా నిబద్ధత కల కార్యకర్తగా పని చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సేవకుడిగా పార్టీ బలోపేతానికి కృషి చేశారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు చేశారన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. నిజమైన కార్యకర్తలే పార్టీకి వెన్నుముక అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వీరబాబు, లింగయ్య, రాము, సురేష్, గవాస్కర్, విజయ్, శ్రీకాంత్, వినోద్, రాహుల్, శ్రీరామ్, వంశీ, రాజా, నరేష్, పాల్గొన్నారు.

## నడిగూడెం ఎంఈవోగా ఉపేందర్‌రావు

నడిగూడెం,సెప్టెంబర్27,ప్రభాతవార్త :



మండల విద్యాశాఖాధికారిగా బి.ఉపేందర్‌రావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. మండలంలోని రామాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా ఆయన పనిచేస్తున్నారు. ఎంఈవోగా పూర్తి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. పాఠశాలల్లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. అందరిని కలుపుకుని పోతూ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఎంఈవో కార్యాలయ సిబ్బంది, ఆయనను అభినందించారు. పట్టు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, రాజశేఖర్‌రెడ్డి, నందిగామ రామారావు, గురు స్వామి, అంజన్‌గౌడ్, విశ్రాంత ఉపాధ్యాయులు అప్పారావు, ఖలీల్‌అహ్మద్, ఉపాధ్యాయులు శోభన్‌బాబు, నీరాజ్‌ఉద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## ధనుక క్షేత్రస్థాయి ప్రదర్శన అవగాహనతో మందులు పిచికారి చేయాలి

మునగాల ప్రభాతవార్త:





ధనుక క్షేత్ర స్థాయి ప్రదర్శన శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ఏఎస్ఎం వై.సాంబశివరావు మాట్లాడుతూ.. రైతుల అవగాహనతో పురుగు మందులు పిచికారి చేయించాలన్నారు. ప్రతి రైతు తక్కువ పెట్టు అధిక దిగుబడి సాధించే దిశగా ఉండాలన్నారు. ధనుక కంపెనీ ఆధ్వర్యంలో ప్రతి రైతుకు మేలు చేసేట టువంటి నూతనకు రాకపు మార్పులతో మందులు అందిస్తున్నారన్నారు. కలుపు మందు నివారణకు కొత్తగా వచ్చినటువంటి దినకర్ వాడిన రైతు కలువు నివారణపై క్షేత్ర ప్రదర్శన చేయడం జరిగింది. తొలుత రైతు బత్తిని సీతారాములను కంపెనీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ నవీన్ కుమార్, జిపోహెచ్ శేషు, భరద్వాజ్, కందన్ ధనుక కంపెనీ సిబ్బంది, చంద్రశేఖర్, ఉదయ్, బాలరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన నూతన ఎంఈఓ సైదా నాయక్

**చిట్యాల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** మండల నూతన విద్యాధికారిగా సైదా నాయక్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల విద్యావనరుల కేంద్ర సిబ్బంది ప్రాథమిక పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు బాదం బిక్షపతి, భవిత కేంద్ర ప్రత్యేక ఉపాధ్యాయుడు బాయ్స్ శ్రీనివాస్ సిబ్బంది వరలక్ష్మి, సరిత,జాన్ కిషోర్, జయకాంత్ ప్రవళిక యాదమ్మ స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.






## నక్షత్ర హారతి బహూకరణ

నడిగూడెం,సెప్టెంబర్27,ప్రభాతవార్త :



స్థానిక శ్రీషిరిడి సాయిబాబా వారి మందిరానికి దాత ముందుకు వచ్చి శుక్రవారం నక్షత్ర హారతిని బహూకరించారు. సిరిపురం శ్రీకోదండ రామస్వామి దేవస్థాన పూజారి చక్రధరాచార్యులు దంపతులు ఈ హారతిని ఆలయ అర్చకులు రాజశేఖరశర్మకు అంద జేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. హారతితో సాయిబాబాకు ప్రత్యేక హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా దాతను అభినందించారు. సాయిసేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు గోపాల పురుషోత్తం, ఎం.వి.రమణారావులు తదితరులు అభినందించారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి

నడిగూడెం,సెప్టెంబర్27,ప్రభాతవార్త :



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ విజయ్‌నాయక్ కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం ఆత్మగౌరవానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. పదవుల కోసం ఎన్నడూ పాకులాడలేదని అన్నారు. జీవితమంతా తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు జానిపాషా, శ్రీధర్, లెక్చరర్లు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన

కోదాడ ప్రభాతవార్త:

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల అన్నారు. శుక్రవారం పట్టణంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో బాపూజీ 109వ జయంతి సందర్భంగా ఆయన ఫ్లెక్సీకి అన్ని పార్టీల నాయకులు పద్మశాలి సేవా సంఘం సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రధాన రహదారి డివైడర్ల మధ్యలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ.. స్వాతంత్ర సమరయోధుడిగా, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి దశ, మలిదశ ఉద్యమకారుడిగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరు వారిని ఆదర్శంగా తీసుకొని వారు చూపిన బాటలో నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఈదుల కృష్ణయ్య, బొలిశెట్టి కృష్ణయ్య, గోలి నాగరాజు, కొంగర నరసింహారావు, సంగిశెట్టి గోపాల్, నక్క చంద్రం, పిండిప్రోలు శ్రీనివాస్, సిట్టిప్రోలు గిరిప్రసాద్, ఎలగందుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ సర్కార్ : బిజెపి నేత మనోహర్‌రెడ్డి



చౌటుప్పల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసగిస్తుందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి ఆరోపించారు. లక్కారంలో శుక్రవారం చౌటుప్పల్, నారాయణపురం మండలాల బిజెపి సభ్యత్వ నమోదుపై సమీక్షా సమావేశం దూడల భిక్షం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో 32 కోట్ల ఓట్లు పొందిన బిజెపిని మరింత బలోపేతం చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బిజెపి గెలుపు కోసం పాటుపడాలన్నారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన సిఎం డిల్లీకి చక్కర్లు కొడుతున్నారని ఆరోపించారు. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సమావేశంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, తూళ్ల వీరేందర్‌గౌడ్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేశం, సుర్వి రాజు, రామనగోని శంకర్, బచ్చనగోని దేవేందర్, పోలోజు శ్రీధర్‌బాబు, బత్తుల జంగయ్యగౌడ్, ఆలె చిరంజీవి, భాస్కర నర్సింహా, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, కాయితి రమేష్, కె.అశోక్, కంది లక్ష్మారెడ్డి, కట్ట కృష్ణ, జగత్, ఆత్కూరి రాములు, పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, కడారి ఐలయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కంచర్ల వెంకట్‌రెడ్డి, వంగాల రమాకాంత్, భానుప్రకాష్, ధనుంజయ్య, ప్రవీన్, దామోదర్‌రెడ్డి, అశోక్, శేకర్, కొండల్, మహేష్ తదితరులున్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

చౌటుప్పల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



స్వాతంత్ర్య సమరయోధులు, నిబద్ధత కలిగిన రాజకీయవేత్త స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, కొరగోని లింగస్వామి, ఆలె నాగరాజు, బొడిగె బాలక్రిష్ణ, తాడూరి పరమేష్, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, నాయకులు ఉష్కాగుల రమేష్, మున్సిపల్ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు. అదే విధంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్మారక సేవా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన విగ్రహానికి కమిటీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వేడుకల్లో మాజీ ఎంపిపి చిక్కా నర్సిహా, మాజీ మార్కెట్ చైర్మన్ బడుగు మాణిక్యం, తాడూరి పరమేష్, బొంగు జంగయ్య, పిల్లలమర్రి అశోక్, జంగయ్య, అశోక్, పర్వతాలు, రాజు, గోశిక పాండు, కోటేశ్వర్‌రావు, రఘుపతి, గోశిక నర్సింహా, బీమయ్య, అంజయ్య, రాములు, శ్రీరాములు, సుక్క సుదర్శన్, మధు, ప్రభాకర్, వెంకటేశం, లక్ష్మయ్య, శ్రీశైలం, రాములు, ంజిరెడ్డి, వెంకటేశం తదిరతులున్నారు.

# ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌ను 28 కిలో మీటర్ల నుంచి 40 కిలో మీటర్లకు మార్చాలి


చౌటుప్పల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



చౌటుప్పల్ జంక్షన్‌గా నిర్మించతలపెట్టిన త్రిపుల్ ఆర్ అలార్ట్‌మెంట్‌ను 28 కిలో మీటర్ల నుంచి 40 కిలో మీటర్లకు మార్చాలని ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల ఐక్య వేధిక డిమాండ్ చేసింది. శుక్రవారం స్థానిక శుభం ఫంక్షన్ హాల్‌లో జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు బండారు నర్సింహా అధ్యక్షతన జరిగిన సమావేవంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూర్గు కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ త్రిపుల్ ఆర్‌లో భూములు, ఇండ్లు కోలో ్పతున్న నిర్వాసితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉండగా ఉంటూ 28 కిలో మీటర్లపై కాకుండా 40 కిలో మీటర్లకు మార్చా లన్నారు. ఈ సమావేశంలో మారుపాక రామలింగం, ఢిల్లీ మాధవ రెడ్డి, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, సుర్కంటి రాంరెడ్డి, గుండెబోయిన వెంకటేశం, ఆకుల ధర్మయ్య, ఉష్కాగుల రమేష్, చెన్నబోయిన వెంకటేశం, సందగళ్ల మల్లేశం, దబ్బటి రాములు, శ్రీనివాస్‌రెడ్డి, దొనకొండ శంకర్, నర్సిరెడ్డి, జాల శ్రీశైలం, జంగయ య్య, వెంకటేశం, యాదయ్య, శ్రీకాంత్, బుచ్చిరెడ్డి తదితరులున్నారు.

# మున్సిపల్ కార్మికుల ఆవేదన పట్టదా

నాగార్జునసాగర్ 27 ప్రభాతవార్త



మున్సిపల్ కార్మికులు చారడు జీతంతో బారెడు కష్టం చేస్తున్నారని తక్షణమే వీరందరికి కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్.కె.బషీర్ డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నందికొండ మున్సిపాలిటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు ముఖ్యమంత్రి కనీస వేతనం 26,000 అమలు చేస్తారని నేడు పూర్తిగా విస్మరించారని ఆవేదన వ్యక్తపరిచారు. మూడు సంవత్సరాలు సర్వీస్ నిండిన మున్సిపల్ కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని రాజకీయ వేధింపులు నివారించాలని బట్టలు, సబ్బులు నెలనెల అందించాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 8న మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బషీర్, దంతాల నాగార్జున, ఆనందపాల్, గోవిందు, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలి : గోళి పింగల్‌రెడ్డి

బీబీనగర్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి అన్నారు. మండలంలోని బట్టుగూడెంలో గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 2024-25లో భాగంగా 68వ మండల స్థాయి క్రీడోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాల్లో గెలుపు, ఓటమీలు సమానంగా స్వీకరించి గెలుపు కోసం పాటుపడాలన్నారు. రాబోయే కాలంలో కూడా విద్యార్థు లకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిసా మన్నారు. అనతంరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ సురేష్‌రెడ్డి, హెచ్ఎం దివాకర్ యాదవ్, సత్యం, ఓవల్దాస్ లక్ష్మణ్, పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్, పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షులు ఎండి.మోహిన్, తుమ్మల నర్సింహారెడ్డి, ఎలుగల నరేందర్, ఉపాధ్యాయ బృందం తదితరులున్నారు.

# రైతన్నకు చేయూత

హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 27ః



వరద కాల్వ పరిధిలోని డి-25 కాల్వ చివరి భూముల రైతన్నకు చేయూతగా నేనున్నానంటూ హైకోర్ట్‌లో న్యాయవాధిగా పని చేస్తున్న అంజాద్ తన సొంత గ్రామం అనుముల మండలం మారేపల్లి గ్రామ రైతుల కోసం తన సొంత డబ్బులతో జేసీబీ సహాయంతో కాల్వ పూడిక పనులను ప్రారంభించారు. దీంతో పలువురు రైతులు సంతోషాన్ని వ్యక్త పరుస్తూ వారిని అభినందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఖాసీమ్, కోఅపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ గాదెపాక నాగయ్య, మారేపల్లి దేవాదాయ శాఖ మాజీ చైర్మన్ మెండే ఏడుకొండలు, గండు వెంకటేశం, బడపటి మహేష్, వడ్డగోని శ్రీను, ఇంజమూరి ముత్తయ్య, అనుముల విజయ్, నక్క దుర్గాశంకర్, రామగిరి మల్లేష్, అనుముల క్రాంతి, ఇర్ఫాన్, అంజయ్య, నక్క అంజయ్య, మండలి సైదులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాయకత్వ లక్షణాలు పెంపొందించడం అభినందనీయం



హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 27ః విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి యజమాన్యం కృషి చేయడం అభినందనీయమని సీఐ జనార్దన్‌గౌడ్, ఎమ్ఈవో గుండా కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం హాలియాలోని శ్లోక పాఠశాలలో ఇన్వెస్టర్ వేడుకల్లో పాల్గొని వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని కొనియాడారు. క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు చిన్నతనం నుంచే నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్.ఐ. సతీష్‌రెడ్డి, చైర్మన్ కుకుడాల అంజనేయులు, ప్రిన్సిపాల్, ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్‌లో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ ఉత్సవాలు

నాగార్జునసాగర్ 27 ప్రభాతవార్త




నాగార్జునసాగర్‌లో పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటక ప్రాంతాలలో పర్యాటకులను ఆకట్టు కునే విధంగా టూరిజం అండ్ పీస్ అనే నినాదంతో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం నాడు నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ ప్రాంగణంలో సాంప్రదాయ బద్ధమైన కోలాటం నృత్యాలతో, లంబాడీ నృత్యాలతో, బతుకమ్మల ఆటలతో, పాటలతో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టు కున్నాయి. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నాగార్జున సాగర్‌లోని పర్యాటక ప్రాంతాలైన విజయ విహార్‌ను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక విజయ విహార్ మేనేజర్ కిరణ్‌కుమార్, సూపర్‌వైజర్ శ్రీధర్, పర్యాటక శాఖ సిబ్బంది సత్యనారాయణ, విజయకుమార్, టూరిజం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి వేడుకలు

...విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

**చండూరు(గట్టుప్పల్),27సెప్టెంబర్,ప్రభాతవార్త:** తెలంగాణలో ఏదో ఒక జిల్లాకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.గట్టుప్పల్ మండల కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన చేతుల మీదుగా విగ్రహావిష్కరణ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తెలంగాణకోసం పదవి త్యాగం చేసి పార్టీలకు అతీతంగా పోరాటం చేసిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్‌బాపూజీ అని కొనియాడారు.ఆయన ఆలోచనలు ,ఆశయాలు కాపాడుకోవాలని అన్నారు. చేనేత కార్మికులు వారి నైపుణ్యంతో ప్రపంచ స్థాయిలో ఆకట్టుకుంటున్నారని, మన నియోజక వర్గంలో అలాంటివారు చాలా మంది ఉన్నారని తెలిపారు. చేనేత కార్మికుల సమస్యలను ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. చేనేత కార్మికులు నేసిన చీరలను ప్రభుత్వం కొనుగోలు చేసేవిదంగా చూస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం, మాజీ సర్పంచ్ ఈడం రోజ,నాయకులు నామని జగన్నాథం, అవ్వారు శ్రీనివాస్, చెరుపల్లి భాస్కర్, ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఎంఈవోగా బి.శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ

మర్రిగూడ,27సెప్టెంబర్,ప్రభాతవార్త:



మర్రిగూడ మండలం నూతన ఎంఈవోగా బి.శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.స్థానిక ఎంపిడివో జిని మున్నయ్య సమక్షంలో ఆయన తన అధికారిక పత్రాలు సమర్పించి,బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సంబందిత విద్యాశాఖ ఉపాధ్యాయులు ,ప్రధానోపాధ్యాయులుఆయనకు ఘన స్వాగతం పలుకుతూ శాలువాలు,పూలదండలతో సన్మానించారు.అదేవిదంగా ఎంపిడివో కార్యాలయం సిబ్బంది పరస్పరం సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యాయులు ఆయనను స్వాగతించారు.మర్రిగూడ మండలం ఎరుగండ్ల వల్లి గ్రామంలో జెడ్పీహెచ్ఎస్‌లో ప్రధానో పాధ్యాయులుగా పని చేశారు.ఉపాధ్యా విధుల్లో భాగంగా ఆయన మర్రిగూడ మండల విద్యాధికారిగా ఉన్నతాధికారులు పదోన్నతి ఇవ్వడంపై పలువురు ఉపాధ్యాయులు ,గ్రామస్తులు హర్షం ప్రకటించారు.

## ప్రజా శ్రేయస్సే కాంగ్రెస్ లక్ష్యం

...ఎమ్మెల్యే బాలు నాయక్

చింతపల్లి,27సెప్టెంబర్,ప్రభాతవార్త:



ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిషలు కృషి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండల పరిధిలోని పాలెం తండా గ్రామానికి చెందిన నేనావత్ సూర్య నాయక్ గత సంవత్సరం మరణించడంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న సందర్భంలో ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులకు 3 ఎకరాల భూమిని కేటాయిస్తూ పట్టా పత్రాన్ని ,వారి కుమారుడికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షభ సమయంలో లోనూ సంక్షేమం అందించడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్య మయిందని అన్నారు. ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిషలు కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ జెడ్పీటిసి హరినాయక్, డిఎస్‌సి గిరిబాబు, ఆర్డీవో శ్రీరాములు,ప్రజా ప్రతినిధులు,నాయకులు,వివిద అనుబంధ సంఘాల నాయకులు,యువజన విభాగ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## అతి తక్కువ బరువుతో పుట్టిన చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు

చండూరు,27సెప్టెంబర్,ప్రభాతవార్త:

అతి తక్కువ బరువుతో పుట్టిన 6 నెలల చిన్నారులకు శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎం.సుజాత,యాదమ్మ వారివారి అంగన్వాడీ కేంద్రాలోల గల చిన్నారులకు చండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మాస రాజుచే వైద్య పరీక్షలు నిర్వహించి ,అతి తక్కువ బరువు ఉన్న చిన్నారు లకు మందులను ఇప్పించారు.ఆరోగ్య పరీక్షలకోసం కోటయ్య గూడెం, చండూరు,చామలపల్లి,కస్తాల,ఉడతలపల్లి గ్రామాలనుండి వచ్చారని సూపర్వైజర్ ఎం.సుజాత తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ విజయకుమారి, ఝాన్సీ రాణి,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

చండూరు,27సెప్టెంబర్,ప్రభాతవార్త:



చండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాధవరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధులు, తొలితరం ఉద్యమకారుడు స్వరాష్ట్రం కోసం పరితపించిన నాయ కుడు, రాజకీయవేత్త ,మాజీ మంత్రివర్యులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు.ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో సూపరిండెంట్ వి.నరసింహ, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌చారి, జూనియర్ అసిస్టెంట్ జి.కళ్యాణి,ఎటిఎం కె.పుల్లయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శులు,ఆఫీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిండిలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

డిండి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు.ఈకార్యక్రమంలో సూపరిండెంట్ డానియల్ ఎంపీఓ సత్యనారాయణ సిఒలు సురేష్, శివాజీ టెక్నికల్ అసిస్టెంట్ బలుమూరు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు వార్త

## ఆటోను ఆపిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు,27సెప్టెంబర్,ప్రభాతవార్త:



మునుగోడు నియోజకవర్గంలోని వివిద గ్రామాల్లో పారిశుధ్య పనుల పరిశీలనకోసం వెళుతున్న శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టి ఒక ఆటోవైపు మళ్లింది.స్కూల్ పిల్లలను ఆటోలో నిండుగా ముందు కూర్చోబెట్టుకుని తీసుకెళుతుండగా, ఆటోని ఆపారు. ఆటోలో ఇలా తీసుకెళ్లడం ప్రమాదకరమని చెపిపన ముందు కూర్చున్న విద్యార్థినిలను వెనుక కూర్చోబెట్టి ఆటోను పంపించారు. కెపాసిటీకి మించి ఇలా విద్యార్థులను ఆటోలో తీసుకెళ్లడం వల్ల ప్రమాదం జరిగితే ప్రాణ నష్టం జరిగుతుందని ఆలా తీసుకెళ్లవద్దని ఆటో డ్రైవర్‌ను హెచ్చరించారు.

## మండల విద్యాధికారిగా మల్లిఖార్జున బాధ్యతలు స్వీకరణ

...సన్మానించిన టిఎస్ యుటిఎఫ్



**నాంపల్లి,27సెప్టెంబర్,ప్రభాతవార్త:** నూతనంగా నాంపల్లి మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పసునూరి ప్రధానోపాధ్యాలు కె.మల్లిఖార్జునరావును నాంపల్లి టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ నాంపల్లి మండల అధ్యక్షులు సిలువేరు నారాయణ మాట్లాడుతూ నాంపల్లి మండలాన్ని విద్యాభివృద్ధిలో ప్రథమంగా ఉంచాలని ఎంఈవో మల్లికార్జునరావును కోరారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల బాధ్యులు జింకల సత్యనారాయణ, దీవంతా, సంపత్,పల్లెటి వెంకటయ్య, పాల్గొన్నారు.

## గుండె ఆపరేషన్‌కు ఆర్థిక సహాయం అందించిన..గంట సత్యం

చండూరు రూరల్,27సెప్టెంబర్,ప్రభాతవార్త:

చండూరు మండలం పడమటి తాళ్ల గ్రామ పంచాయతీకి చెందిన జక్కర్తి స్వామి కుమార్తెకు గుండె ఆపరేషన్‌కు ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు మునుగోడు ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు గంట సత్యం. శుక్రవారం ఆయన 20వేల రూపాయలను వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోరిమి ఓంకారం, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డా.కోడి శ్రీనివాసులు, మాజీ మండల అధ్యక్షులు పల్లె వెంకన్న,పడమటి తాళ్ల మాజీ సర్పంచ్ మేకల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాప తల్లిదండ్రులు గంట సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు.



# జెమిలి ఎన్నికలతో ప్రజాస్వామ్యానికి పొంచి ఉన్న ప్రమాదం

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల

**కేతేపల్లి, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త:** కేతేపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ మండల కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనటువంటి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికల విధానాన్ని అమలు పరచాలని ప్రయత్నం చేస్తుంది జెమిలి ఎన్నికల పద్ధతి ఆర్ఎస్ఎస్ బిజెపి విధానం దీనితో దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రజల ఓటు హక్కు ప్రమాదం పొంది ఉంది. రాష్ట్రాల్లో మధ్యంతర ఎన్నికలకు విలువ లేకుండా పోతుంది. మరియు మోడీ పాలనలో నిత్యావసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. రోజురోజుకు దేశంలో నిరుద్యోగం పెరిగి ఉపాధి అవకాశాలు లేక ప్రజలు కొనుగోలు శక్తి కొనుగోలు శక్తి క్షీణించి పోతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే ప్రజా పోరాటంలో ప్రజలందరూ కలిసి రావాలని




పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు బొజ్జచిన్న వెంకులు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్థు, సిపిఎం పార్టీ మాజీ మండల కార్యదర్శి లకపాక రాజు, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కోట లింగయ్య, గుండాగాని శ్రీను, చెరుకు సత్తయన్న, గోలి ఎల్లయ్య, వీరబోయిన చౌడయ్య, వంగూరి వెంకన్న, అల్లి ప్రభాకర్ కేశవులు గాదె సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# విద్యా యాత్రలు జ్ఞానదాయకం

*నకిరేకల్ 27 ప్రభాతవార్త*



ప్రజల జీవనస్థితిగతులు సంస్కృతి సంప్రదాయాలతో పాటు చరిత్రలో ఆయా ప్రాంతాలకున్న విశిష్టతను తెలుసుకునేందుకు విద్యా యాత్రలు ఉపకరిస్తాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. శుక్రవారం కళాశాల యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించి ప్రధానాచార్యులు మాట్లాడారు. రాష్ట్ర పర్యాటక శాఖ ఆదేశాల మేరకు విద్యార్థుల్లో పర్యటన స్పృహను నెలకొల్పడం ధ్యేయంగా కళాశాలలో యువ టూరిజం క్లబ్‌ను చరిత్ర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్టు విద్యా యాత్రలు నిర్వహించడం తెలంగాణ రాష్ట్ర చరిత్ర సంస్కృతులపై అధ్యయనం చేయడం యువ టూరిజం క్లబ్ లక్ష్యమని విద్యార్థుల యువ టూరిజం క్లబ్ ద్వారా పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞానంతో పాటు పర్యాటక రంగం ద్వారా అద్భుతమైన ఉపాధి అవకాశాలను పొందవచ్చని అన్నారు. సభా కార్యక్రమానికి హిస్టరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రవీణ్‌రెడ్డి అనుసంధాన కర్తగా వ్యవహరించగా అధ్యాపకులు శ్రీనివాస్, శ్రీనివాసచారి, శంకర్, నర్సింహచారి, శివశంకర్, శ్రీను, ఉపేందర్, సతీష్, కార్యాలయ సిబ్బంది సయ్యద్, కార్తిక్, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు.

# బ్లెస్సింగ్ ప్రేయర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

*కేతేపల్లి, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలం తుంగతుర్తి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఆశయం హ్యాండ్ ఆఫ్ హోప్ వారి సహకారంతో బ్లెస్సింగ్ ప్రేయర్ మినిస్ట్రీస్ వారు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. బ్లెస్సింగ్ ప్రేయర్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రె.జీవ ప్రకాశం బెల్లం మాట్లాడుతూ గ్రామంలో ఈరోజుల్లో పేదవారు హాస్పిటల్ వెళ్ళే పరిస్థితి లేదని హాస్పిటల్‌లో చూసిన జనాలు కిక్కిరిసిపోతున్నారు. డాక్టర్లు చిన్నదాన్ని కూడా పెద్దగా చేసి ఆ పరీక్షలు ఈ పరీక్షలు అని రాసి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని భయపడి పేదలు తమ దగ్గర ఆర్థిక స్తోమత లేక హాస్పిటల్‌కి వెళ్ళడానికి భయపడి ఇంట్లోనే ఉంటున్నారని ఎరిగి నిరుపేదలైన వారిని ఉద్దేశించి బ్లెస్సింగ్ ప్రేయర్ మినిస్ట్రీస్ వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. 450 మంది ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని అనేకులు రక్తపరీక్షలు, కంటి పరీక్ష, బిపి. పరీక్ష, షుగర్, ఇసిజి ఎక్స్ రే, గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలకు వైద్యం చేయడం జరిగిందన్నారు. 15 మంది డాక్టర్స్ టీం ఒక్కొక్కరికిని నదానించి చూసి వారి ఉచితముగా మందులను అర్హులైన వారికి కంటి అద్దాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కొరకు, పాలకుల కొరకు, నాయకుల కొరకు, అధికారుల కొరకు, అనధికారులకు గ్రామాల్లో ఉన్నటువంటి ప్రజలు మరియు దేశ ప్రజలు శాంతి, సుఖ:సంతోషాలతో జీవించాలని దేశ బార్డర్లో ఉన్నటువంటి ఆర్మీ బలగాలు కొరకు ప్రత్యేకమైన ప్రార్థనలు చేశారు. ఇట్టి కార్యక్రమానికి స్థానిక సంఘ కాపరి పాస్టర్ దేవభిక్షం బల్లెం, పాస్టర్ ప్రేమ్ సాగర్ బల్లెం, బ్లెస్సి జీవ ప్రకాశం, పాస్టర్ రూతమ్మ, క్రాంతి కుమార్, పాస్టర్ రమేష్, పాస్టర్ జానయన్న, పాస్టర్ శ్రీను, పోకల శంకర్, జెస్సీనా, జాయిన్, సుశీల, మంగమ్మ, గ్రామ పెద్దలు, నాయకులు, పాలకులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

మండల విద్యాశాఖాధికారి పానుగోతు సైదానాయక్




**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని, భవిష్యత్తులో మరింతగా సేవలు విస్తృతం చేయాలని మ0డల విద్యాశాఖాధికారి (ఎంఈవో) పానుగోతు సైదానాయక్ అన్నారు. చిట్యాల మండలం నేరడ గ్రామంలో ఎస్సీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శరత్ అధ్యక్షతన లయన్స్ క్లబ్ వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఎంఈవో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆ పాఠశాలలోని విద్యార్థులు సౌకర్యార్థం లయన్స్ క్లబ్ నల్లగొండ స్నేహ వారు సమకూర్చిన ఐదు డెస్కు బెంచీలను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో లయన్స్‌క్లబ్ సేవలను ప్రభుత్వ పాఠశాలలో మరింతగా విస్తృతంగా అందించాలన్నారు. దాతల సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువుల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ వైస్ డిస్ట్రిక్ గవర్నర్ లయన్స్ కెవి ప్రసాద్, లయన్ సరళ యాస, జెడ్పి ప్రదీప్‌రెడ్డి, ఆర్పిఎం పద్మ, క్లబ్ సభ్యులు చంద్రవతి, విజయలక్ష్మి, హెచ్ఎం నాగరాజు, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, భవిత ప్రత్యేక ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

*చిట్యాల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:*




తెలంగాణ ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని చిట్యాల మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించుకున్నారు. భక్తమార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొలిదశ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఏకైక వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. సంఘం బాధ్యులు జిల్లా మనోహర్, జిట్టా నగేష్, బెల్లి సత్తయ్య, రుద్రవరం యాదయ్య, కుకుడాల గోవర్ధన్, జెల్లా సత్తయ్య, గోశిక వీరయ్య, మూడ సుదర్శన్, వనం అంజయ్య, గంజి వెంకటేశం, చేపూరి శ్రీనివాస్, పలకీర్తి రమేష్, గంజి కృష్ణయ్య, మిర్యాల ప్రకాష్, మూడ వేణు, కైరంకొండ భాస్కర్, గందూరి భాను మూడు వెంకటాద్రి, తదితరులు ఉన్నారు.

**ఎంపిడివో కార్యాయంలో:** ఎంపిడివో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సత్యం, ఏపిఓ శ్రీలత, విజయ, శ్రీకాంత్, సునీల్ తదితరులు ఉన్నారు.

# నేడు చతుర్ముఖ సాయిబాబా విగ్రహావిష్కరణ

*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:*



శ్రీ షిరిడీ సాయిబాబా 189వ జన్మదినం సందర్భంగా చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామశివారులోని జాతీయ రహదారి ప్రక్కనున్న శ్రీ షిరిడీ సాయిబాబా మందిరంలో నూతనంగా నిర్మించిన చతుర్ముఖ సాయిబాబా విగ్రహావిష్కరణ శనివారం రోజున (నేడు) మధ్యాహ్నం చేయనున్నట్లు సాయి సేవకులు, నిర్వాహకులు శకుంతల, భోజరాజు తెలిపారు. అంతకు ముందు ఆలయంలో వివిధ పూజా కార్యక్రమాలతో పాటు 12 గంటలకు సాయి బాబాకు మధ్యాహ్న ఆరతి కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేయబడును కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి సాయిబాబా కృపకు పాత్రులు కాగలరని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా బాపూజి జయంతి వేడుకలు

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*

తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజి జయంతిని నార్కట్‌పల్లి టౌన్ పద్మశాలి అధ్యక్షుడు గర్దాసు వెంకన్న ఆధ్వర్యంలో స్థానిక గ్రామ పంచాయితీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఆయన 109వ జయంతి సందర్భంగా ఆయ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఆయన సేవలను మననం చేసుకున్నారు.కార్యక్రమంలో దుస్సా రంగయ్య, సంగిశెట్టి వేణు, విరిపండ్ల స్వామి, పానకాల శివ, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన జోగు కృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం బాధిత కుటుంబానికి స్థానిక హనుమాన్ యువజన సంఘం సభ్యులు క్వింటాల్ బియ్యాన్ని అందజేసి ఉదారతను చాటుకున్నారు. యూత్ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# పోరాట స్ఫూర్తి నేటి తరానికి అదర్శం: ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త





ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణవాది కొండా లక్ష్మణ్‌బాపూజీ పోరాట స్ఫూర్తి నేటి యువతకు అదర్శమనిమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. శుక్రవారం కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి సందర్భంగా పట్టణంలోనిహనుమాన్‌పేట చౌరస్తాలో గల అయన విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్‌నాయక్‌తో కలిసి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వం అత్మగౌరవం కొరకు నిరంతరం పరితపించిన మానవతామూర్తి అని కొనియాడారు. తొలిదశ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని స్వరాష్ట్ర సాధన కొరకు తనమంత్రి పదవిని త్యాగం చేసినమహనీయుడన్నారు. అయన త్యాగాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం గుర్తుంచుకునేలా ఇండియన్‌ఇన్స్టిట్యూట్ అఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి అయన పేరు పెట్టడం అయనకు ఘన నివాళలన్నారు. బతికి ఉన్నంత కాలం తెలంగాణస్వరాష్ట్రం కోసం తపించిన తెలంగాణ సిసలైన వాది కొండా లక్ష్మణ్‌బాపూజి అని 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి అన్నారు. అనంతరం కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులుస్కైలాబ్‌నాయక్, నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, దేశిడి శేఖర్‌రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, పందిరి అనిత, రవినాయక్, చల్లా నాగమ్మవెంకన్నయాదవ్, నాయకులు బల్గురి శ్రీనివాస్, చిలుకూరి బాలు, హనుమయ్య, చక్రపాణినాయక్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ నియోజకవర్గ పద్మశాలి సంక్షేమ సంఘం కమిటి అధ్యక్షులు రాపోలు వెంకటేశ్వర్లు అధ్వర్యంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొంగరి నారాయణ, ఎనగందుల కృష్ణవేణి, శ్రీనివస్, జల్లా లక్ష్మినారాయణ, పాండు, రాపోలు పుల్లయ్య, పుల్లారావు, బ్రహ్మం, పునన వెంకటేశ్వర్లు, రావిరాల శ్రీనివాస్, చిలుకూరి శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బిఅర్ఎస్ కార్యాలయంలో..

మిర్యాలగూడ పట్టణంలోని బిఅర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వం, అత్మగౌరవం కోసం తొలి మలిదశ ఉద్యమంలోతన జీవితకాలం పోరాడిన కొండా లక్ష్మణ్‌బాపూజీ, మంత్రి పదవిని త్యాగం చేసిన అదర్శవాది అన్నారు. భవిష్యత్ తరాలు కొండా స్ఫూర్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, చిట్టిబాబునాయక్, అన్న భీమోజు నాగార్జునాచారి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ ఎండి ఇలియాస్‌ఖాన్, పట్టణ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, కౌన్సిలర్లు కుర్రా చైతన్య, సాధినేని స్రవంతిశ్రీనివాస్‌రావు, కమిలి, స్వర్ణలతతో పాటు సాంబశివరావు, శ్రీధర్‌రెడ్డి, వింజం శ్రీధర్, గంగుల బిక్షంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేతకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

**-ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**

ఆలేరు ప్రభాతవార్త:



చేనేత కార్మికులకు అండగా నిలిచిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేనేత కళాకారులకు 50 సంవత్సరాలకే పెన్షన్ మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాంతంలో ఉపాధి కల్పించే రంగాలు మూడు వ్యవసాయరంగం, పాడి పరిశ్రమ, చేనేత కళాకారులు ఉన్నాయి. ఇక్కడ ఉన్న చేనేత కళాకారుల కష్టాలను గుర్తించి గతంలో చేనేత కళాకారులకు కమ్యూనిటీ హాల్ బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. క్లస్టర్ను కూడా ఆలేరుని గుర్తించి కేంద్రం నుంచి వచ్చే నిధులను చేపట్టి కోటి 50 లక్షలతో క్లస్టర్ విలేజ్‌ని ఏర్పాటు చేశామన్నారు. చేనేత కళాకారులకు చేయూతనిచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. ఈ సమావేశంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, కౌన్సిలర్ బేతి రాములు, జుకంటి శ్రీకాంత్, ఉప్పలయ్య, జెల్లీ నర్సింహులు, ఆడెపు బాలస్వామి, కుండే సంపత్, పత్తి వెంకటేష్, ఎండి ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె రహదారుల్లో ప్రమాద ఘంటికలు

**చాలా చోట్ల మలుపులవద్ద పెరిగిన తుప్పలు,పిచ్చి మొక్కలు**

**ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించలేక ప్రమాదాలు**

**..పట్టించుకోని సంబంధిత అధికారులు**

మోతె,27సెప్టెంబర్,ప్రభాతవార్త:



పల్లె రహదారుల్లోని పలు చోట్ల మలుపులు వాహనచోదకులకు ప్రాణ సంకటంగా మారుతు న్నా ం యి.ఇరువైపులా ఏపుగా పెరిగిన తుప్పలు, పిచ్చి మొక్కల కార ణంగా దగ్గరకు వచ్చే వరకు ఎదురుగా వస్తున్న వాహనాన్ని గుర్తిం చడం సాధ్యం కావడం లేదు .దీంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.ఈ ఘటనల్లో ఎందరో గాయాలకు గురైన సంఘటనలు కోకొల్లలు.మోతె మండల కేంద్రం నుండి సిరికొండ,రావిపహాడ్ గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గంలో 10 అతి ప్రమాదకరమైన మలుపులు ఉన్నాయి.అదేవిదంగా హుస్సేనాబాద్- బుర్కచెర్ల వెళ్లే రోడ్డులో , కరక్కాయ గూడెం -విభలాపురం, విభలాపురం -బుర్కచర్ల,ఉర్లుగొండ -నరసింహాపురం, తుమ్మగూడెం ,నేరేడువాయి, గోపతండకు వెళ్లే రోడ్ మార్గంలో మూలమలుపులు అతి ప్రమాదకరంగా ఉన్నాయి.రోడ్డుకు ఇరువైపులా తుప్పలు పెరిగిపోవడంతో అటుగా రాకపోకలు సాగించేవారికి ఇబ్బందులు తీవ్రంగా ఉన్నాయి.ఇరుపక్కల నుండి పలువురు ద్విచక్రవాహన చోదకులు మితిమీరిన వేగంతో రావడం, ఇటువంటి ప్రాంతాల్లో ప్రమాదాలకు గురికావడం వంటి సంఘటనలు తరచూ జరగుతున్నాయి.ఇటువంటి ప్రమాదాలు పగటిపూట జరిగితే అటుగా వెళ్ళేవారు వెంటనే స్పందించి గాయపడినవారిని ఆసుపత్రులకు తరలించే అవకాశం ఉంటుంది.కొన్ని చోట్ల రాత్రివేళ్లల్లో జరిగితే క్షతగాత్రుల పరిస్థితి తలచుకుంటేనే దడ పుడుతోందని ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరతున్నారు.

### హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి:

..బొర్ర మధుసూదన్,గ్రామం.సిరికొండ (ఫోటో:3)

మూల మలుపుల వద్ద ప్రమాదాలను నివారించడానికి ఆర్అండ్ బి అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి.మలుపులు అధికంగా ఉండటంతో రాత్రి సమయాల్లో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.అలాగే రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించాలి.

## జిబ్లక్ పల్లి జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు మూడో బహుమతి

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన యువజన సర్వీస్‌లో, క్రీడల శాఖ ఆధ్వర్యంలో యువజన ఉత్సవాలు 2024 భువనగిరి ఖిల్లా దగ్గర వైభవంగా జరిగాయి. పర్యటన శాఖ, యువజన సర్వీసుల శాఖ వారు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువజనులు వివిధ సాంస్కృతిక పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిబ్లక్ పల్లి, విద్యార్థులు మూడో స్థానం సాధించాడు. గెలుపొందిన విద్యార్థులను శాఖ అధికారి ధనంజయ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి, ఉపాధ్యాయులు, ఏపీపీసీ చైర్మన్, గ్రామస్తులు, విద్యార్థులను అభినందించారు.



## మూసి ప్రాంత ప్రజల మనుగడ, జీవనం, జీవితం, ఆరోగ్యం గురించి పాలకులకు పట్టదా?

**-సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా**

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:




మూసీ పరివాహక ప్రాంతం జల కాలుష్యంతో ప్రజల, పశుపక్ష్యాదుల మునగడకే ప్రమాదం ఏర్పడి వారి జీవనం, జీవితం, ఆరోగ్యం పాడవుతుంటే మూసీ కాలుష్యాన్ని నివారించి ప్రజలకు అన్ని రకాలుగా రక్షణ కల్పించవలసిన బాధ్యత పాలకులకు లేదా లేక అన్ని తెలిసిన పట్టదా అని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని కనుముకుల గ్రామంలో సీపీఎం 13వ శాఖ మహాసభ బోయపల్లి పురుషోత్తంరెడ్డి అధ్యక్షతన జరుగగా ఈ మహాసభకు ముఖ్యఅతిధులుగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ.. నూటికి నూరు శాతం మూసీ ప్రాంతమైన భూదాన్ పోచంపల్లి మండలం ఒకపక్క, మూఈ కాలుష్యంతో మరోపక్క పరిశ్రమల వాయు కాలుష్యంతో నీరు, భూమి, గాలి కాలుష్యంగా మారి ఆ నీటి వినియోగం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు, చర్మ వ్యాధులు, కిడ్నీ వ్యాధులు, గర్భిణీలకు గర్భస్రావం వంటివి వాటికి ప్రజలు పెద్ద ఎత్తున గురవుతున్నారని అన్నారు. రానున్న కాలంలో సీపీఎం ఆధ్వర్యంలో మూసీ జల కాలుష్యానికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ గోదావరి జలాల కోసం ఉద్యమాలు కొనసాగిస్తామని, ఆ ఉద్యమాలలో మూసీ ప్రాంత ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సీపీఎం మండల కార్యదర్శి సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు, ప్రసాదం విష్ణు పాల్గొని ప్రసంగింగా గ్రామ శాఖ కార్యదర్శి నెలికంటి జంగయ్య, కూసుకుంట్ల జంగారెడ్డి, కుంభం జనార్ధన్, నెలికంటి నిర్మల, కోట పాండురంగారెడ్డి, సామల బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి సమాజానికి ఆదర్శం

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని పురస్కరించుకోని శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్‌లో ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట స్ఫూర్తి తెలంగాణ ఉద్యమం కోసం తన సొంత ఇంటిని తృణప్రాయంగా వదిలేసిన ఉద్యమ స్ఫూర్తి కొండా లక్ష్మణ్ బాపూజీది అని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ మూడేళ్ల వయసులోనే తల్లిని కోల్పోయారని ఎంతో కష్టపడి చదివి పైకి వచ్చారని తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ క్రమశిక్షణ అందరికి ఆదర్శమని ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో ఉంటే ఏ స్థాయికైనా ఎదుగుతారని కొండా లక్ష్మణ్ బాపూజీ నిరూపించారని అన్నారు. మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్, బిసి సంఘం నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు తదితరలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీపై తడక యాదగిరి రచించిన పుస్తకాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విడుదల చేశారు. కాగా నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ



జయంతి వేడుకలకు అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్‌లంతా ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలి

నిర్లక్ష్యంగా ఆటోలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

ట్రాఫిక్ రూల్స్ పాటించాలని డ్రైవర్లకు వినూత్నంగా గులాబీ పూల పంపిణీ

ఆటో డ్రైవర్లతో నూతన ట్రాఫిక్ సిఐ రాజు అవగాహన సమావేశం



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** ఆటో డ్రైవర్లంతా ఆటోలు నడిపే సమయంలో తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నూతన ట్రాఫిక్ సిఐ డి.రాజు అన్నారు. శుక్రవారం నల్గొంబ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో ట్రాఫిక్ సిఐ రాజు ఆటో డ్రైవర్లతో ట్రాఫిక్ నిబంధనలపై అవ గాహన సమావేశం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వినూత్నంగా ఆటో డ్రైవర్లకు గులాబీ పూలను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ రాజు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఆటోలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోద్దని సూచించారు. తమ వెనక కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని గుర్తు పెట్టుకోని ఆటోలు సురక్షితంగా నడుపుకోవాలన్నారు. అదేవిధంగా తప్పకుండా లైసెన్స్‌లు, ఇన్సూరెన్స్ తీసుకోవాలని డ్రెస్‌చ కోడ్ పాటించాలని అన్నారు. తాగి వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఆటోలను నడపాలని తెలిపారు. ఆటో రిజిస్ట్రేషన్ నెంబర్ కనపడేలా ఉండాలని నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ సంఖ్యలో ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకోవద్దని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ఆటో డ్రైవర్ల కుటుంబాలు కూడా సురక్షితంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించి తమ వంతు బాధ్యతలను నిర్వర్తించాలని కోరారు. డ్రైవర్ సీటు వెనకభాగంలో డ్రైవర్ పేరు, ఫోన్ నెంబర్‌ను ప్రయాణికులకు కనిపించే విధంగా ఖచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. లైసెన్స్‌లు, ఆర్సి, ఇన్సూరెన్స్ లేని వారంతా వారం రోజులలోగా తీసుకోవాలని తెలిపారు. లేని యెడల చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడే డ్రైవర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఆటో డ్రైవర్ ప్రయాణికుల శ్రేయస్సు తమ కుటుంబ సభ్యుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకోని ఆటోను నడిపి క్షేమంగా ఇంటికి చేరుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఓ ఆటో డ్రైవర్ ఆటోకు సంబంధించి అన్ని పేపర్లతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సి, ఇన్సూరెన్స్ కలిగి ఉండడంతో అతనికి నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రత్యేక పాత్ర

-నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



**నల్లగొండ, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** తొలి,మలి దశ తెలంగాణ ఉద్యమాలలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రత్యేక పాత్ర వహించారని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ కోసం ఆహరి ్నశలు కృషి చేసిన మహనీయుడని తన నివాసాన్ని పార్టీ కార్యాలయం కొరకు ఇచ్చిన మహనీయుడని కొనియాడారు. శుక్రవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని పాలకేంద్రం వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమాలలో ప్రత్యేక పాత్ర వహించారని, తెలంగాణ కోసం ఆహర్నిశలు కృషి చేసిన మహనీయుడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వారి ఆశయాలకు అనుగుణంగా పారిపాలన సాగించాలని తెలంగాణ అభివృద్ధిని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, ధనుంజయ్ నేత,చెరుపల్లి జయప్రకాష్, కాంచనపల్లి రవీందర్ రావు, మూడ వేణు, అయితగోని యాదయ్య,మిర్యాల యాదగిరి, సిరిగిరి వెంకట్ రెడ్డి, రావుల శ్రీనివాస్ రెడ్డి, మెరుగు గోపి, గంజి రాజేందర్, గంజి ల్మి, నారాయణ, వనం చంద్రశేఖర్, సుంకిరెడ్డి వెంకట్ రెడ్డ్డి, కదారి కృష్ణయ్య, పెరిక కరుణ, సూర మహేష్, రుద్రాక్షి వెంకన్న, కంకణాల వెంకట్ రెడ్డి, కోట్ల జయపాల్ రెడ్డి, రాపోలు వెంకటేశ్వర్లు, సురేష్, కంచర్ల విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాగొట్టుకున్న బ్యాగు బాధితురాలికి అందజేత

-ఊపిరి పీల్చుకున్న బాధితురాలు

-దొరికిన బ్యాగును అందజేసిన బిక్షాల యాదగిరిని సన్మానించిన వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి



**నల్లగొండ, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో గురువారం సావర్కర్ నగర్‌కి చెందిన గోగికర్ పద్మావతి అనే మహిళ ప్రకాశం బజార్‌లోని సాయి బేకరీకి వచ్చి, బ్యాంకుకు వెళ్లుతున్న సమయంలో తన చేతిలో ఉన్న బ్యాగు రోడ్డు మీద పడిపోయింది. అది చూసుకోకుండా ఆమె వెళ్లిపోయింది. అదే సమయంలో దానిని గమనించిన సాయి ఆర్టికల్స్ షాప్ యజమాని బిక్షాల యాదగిరి తన షాపుకు వచ్చిన కస్టమర్ సహాయంతో బ్యాగును భద్రపర్చారు. బాధితురాలు ఇంటికి వెళ్లి బ్యాగ్ చూసుకొని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. సమాచారం మేరకు ఇన్‌స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి వెంటనే క్రైమ్ సిబ్బంది శ్రీకాంత్‌ను పంపి సీసీటీవీ పుటేజీ పరిశీలిస్తూ చుట్టుపక్కల వారిని విచారిస్తున్న సమయంలో సాయి ఆర్టికల్స్ షాప్ యజమాని బిక్షాల యాదగిరి భద్రపరి ్చన బ్యాగును బాధితురాలికి చూపించాడు. బ్యాగులో ఉన్న నగదు, బంగారం సరిగా ఉన్నందున బాధితురాలు సదరు యాదగిరికి, త్వరితగతిన స్పందించిన ఇన్‌స్పెక్టర్ రాజేశేఖర్‌కి, క్రైమ్ సిబ్బంది శ్రీకాంత్‌కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బాధితులరాలు వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ చేతుల మీదుగా బ్యాగ్‌ను అందుకున్నారు. అనంతరం సాయి ఆర్టికల్స్ షాప్ యజమాని యాదగిరిని ఇన్‌సె ్పక్టర్ రాజశేఖర్ రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మానవత్వంతో ప్రతి ఒక్కరు ఆలోచించాలని, ఎవరైనా ఇతరులు వారి వసు ్తవులను పొగొట్టుకున్నట్లయితే పోలీస్ స్టేషన్‌లో అందజేయాలని, బాధితులకి బాధ్యతగా వారి వస్తువులను తిరిగి అందజేసినట్లయితే కలిగే సంతృప్తి ఎంతో గొప్పదని తెలిపారు.

## ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలు ప్రశంసనీయం

-జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



**భువనగిరి ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ కృషి చేసిన సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అఅన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ బీసీల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారన్నారు. అందరు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీని మార్గదర్శకంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. మహాత్మగాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడిచిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనడం జరిగిందన్నారు. 1969లో తెలంగాణ రాష్ట్రం కోసం తొలి దశ తెలంగాణ ఉద్యమానికి అండగా నిలిచారని అన్నారు. సామాజిక న్యాయం, క్రమశిక్షణ, దీక్ష, దృఢసంకల్పం కలిగిన వ్యక్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అందరికీ ఆదర్శనీయులన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి శోభారాణి, జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమాధికారి యాదయ్య, జిల్లా అధి కారులు, వివిధ సంఘల నాయకులు, బాబు రావు, నర్సింహా, అశోక్, బంటు రామచంద్రయ్య, వెంకటేశం, వైకుంఠం, శ్రీరామ్ సత్యయ్య, ఆంజనేయులు,కలెక్టరేట్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యమాల ఊపిరి కొండాలక్ష్మణ్ బాపూజీ

<u>కట్టంగూర్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త</u>

ఉద్యమాల ఊపిరి ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ అని కట్టంగూర్ ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు పేర్కొన్నారు. శు క్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర మరువలేనిది, 1969లో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి మంత్రి పదవిని కూడా త్యజించిన త్యాగశీలి స్వాతంత్ర పోరాటం నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం ప్రత్యేక తెలంగాణ కోసం ఇలా మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ అన్నారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపిఓ చింతమల్ల చలపతి, పిఆర్ ఎఈ జమీల్‌అహ్మద్, సీనియర్ అసిస్టెంట్ ఎం.సులోచన, ఎపిఎం కస్పరాజు సైదులు, టైపిస్టు వాణి, సిసిలు కాడింగు శంకర్, శ్రీధర్, వెంకన్న, మల్లీశ్వరి, కంప్యూటర్ ఆపరేటర్లు గోవిందు, లక్ష్మణ్, శేఖర్, ఇందిరా, శాంతి పాల్గొన్నారు.



# బధిరుల కోసం ప్రత్యేక కోర్సు ఏర్పాటుకు కృషి చేస్తా

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త)*

వచ్చే విద్యా సంవత్సరానికి బదిరుల కోసం ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ప్రత్యేక కోర్సును ఏర్పాటు చేసేందుకు తనవంతు కృషి చేస్తాననిమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. శుక్రవారం విద్యార్థులు తయారీ చేసిన హ్యాండ్ క్రాఫ్ట్ కళాకృతుల స్టాల్‌నుసందర్శించి మాట్లాడారు. ప్రతిభకి వైకల్యం అడ్డుకట్ట వేయదని, అద్భుత కళాకండాలు తయారు చేసిన బధిర విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు.విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన గిన్నిస్‌బుక్ విజేత సందీపారెడ్డిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల పనులు పూర్తి చేసేలా చర్యలుతీసుకుంటానని, పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ నిషేదం అమలు చేయ ాలని పి లుపునిచ్చారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేంద



ుకురూ.15కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, వద్యార్థులు, కాంగ్రెస్ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ వార్త

# అంబులెన్స్‌లో పేషెంట్లకు మెరుగైన సేవలందించాలి

*వేములపల్లి, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త)*



అంబులెన్స్‌లో పేషెంట్లకు ప్రథమ చికిత్స ఎంతో అవసరమని, మెరుగైన చికిత్స కొరకు ఆక్సిజన్, ఎమర్జెన్సీ కిట్లు, మందులుఅందుబాటులో ఉంచాలని నల్లగొండ ప్రోగ్రామ్ మేనేజర్ నజీరుద్దీన్ అన్నారు. శుక్రవారం వేములపల్లి మండలకేంద్రంలోని 108 అంబులెన్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 108 అంబులెన్స్‌లో ఎలాంటి అవకతవకలు జరగకుండాచూసుకోవాలని, మెరుగైనసేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం సూపర్‌వైజర్ మధు, టెక్నీషియన్ వెలిజాల సైదులు, పైలెట్ అరుణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నిధుల కేటాయింపులో ఏక పక్షం వాకౌట్ చేసిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు

**-బిఆర్ఎస్ పాలనలో..ప్రతిపక్ష వార్డులకు సరైన నిధులు ఇవ్వలేదని..**

**-డ్రైనేజీ సీల్ట్ పనులపై ఆగ్రహం..కమీషనర్ తీరు పట్ల అసహనం**

**-వాడివేడిగా మున్సిపల్ సమావేశం..ప్రస్తుత ఏజెండా అమోదయోగ్యంగా లేదని ఆరోపణ**

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త)*



మిర్యాలగూడ మున్సిపాలిటీ విషయమై ఏకపక్షంగా నిధులు కేటాయించారని.తమ అనుచరులతోనే కాంట్రాక్ట్ పనులు చేశారని..పనుల ప్రారంభ వేళ తమకు ప్రాధాన్యత ఇవ్వలేదని ప్రస్తుత మున్సిపల్ ఏజెండాలో పొందుపరిచిన పనులన్నీ అమోదయోగ్యంగా లేవని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీకౌన్సిలర్లు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన. సాధారణ కౌన్సిల్ సమావేశాన్ని వాకౌట్ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి,.జానిపాషా, రామకృష్ణ ఇతర కౌన్సిర్లు మాట్లాడారు. ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన తమ వార్డుల్లో గత బిఆర్ఎస్ పాలనలో..అభివృద్ది చేసుకోలేకపోయామని ప్రతిపక్షవార్డు కౌన్సిలర్లుగా ఉన్న తమకు సరైన నిధులు కేటాయించలేదని..మట్టి పూడికతీత, ఇతర సాధారణ సమస్యలను పరిష్కరించలేకపోయామని, ప్రస్తుత ఏజెండాలోఅటో డ్రైవర్ల వేతనాలు, లైట్ల ఏర్పాటు మినహా మిగిలిన పనులను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు శుక్రవారం ఏర్పాటు చేసిన మున్సిపల్ సమావేశంలో సమావేశాన్నివాకౌట్ చేసి సమావేశహాల్లో నిరసన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ పాలన తమ వార్డులకు రూ.5లక్షలకు ుంచి కేటాయించలేదని అదే అధికార పార్టీ కౌన్సిలర్లకుఅధిక నిధులు కేటాయించారన్నారు. నాలుగేళ్లగా అభివృద్దికి సహకరించలేదన్నారు. పనుల ప్రారంభ సమయంలో ప్రాధాన్యత





ఇవ్వలేదన్నారు. ప్రస్తుతం రూపొందించినఏజెండా మున్సిపల్ చైర్మన్ అనుచర కౌన్సిలర్లకు అనుకూలంగా ఉందని ఆరోపించారు. అయితే 14వ వార్డు, తహశీల్దార్ కార్యాలయం వద్ద అదే విధంగా ఇతరప్రాంతాల్లో షిల్ట్ తీసేందుకు తీర్మానం చేసిన..టెండర్లు పిలవకపోవడం ఆ విషయాన్ని తన దృష్టికి ఎందుకు తీసుకరాలేదని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, ఇతర అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టి తీసుకవచ్చినప్పటికి అన్ని సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. 29వ కౌన్సిలర్ జావిద్ మాట్లాడుతూ బంగారుగడ్డలోని ఆరోగ్యం కేంద్రంలో సిబ్బంది హాజరు కాకుండా మందులు కూడా ఇవ్వడం లేదని, పలుమార్లువిద్యుత్ సమస్యపై ఫిర్యాదు చేసినప్పటికే పట్టించుకోలేదన్నారు. పలు వార్డుల కౌన్సిలర్లు మున్సిపల్ డిఇఇ వెంకటేశ్వర్లను నిధులు ఎలా కేటాయించారో తెలియజేయాలనికోరారు. వార్డులో అభివృద్ది పనులకు నిధులు కేటాయించడంలో ప్రాధాన్యత ఇవ్వడం లేదని కమిషనర్, చైర్మన్‌లను నిలదీశారు. ఈ సమయంలో చైర్మన్ భార్గవ్‌మాట్లాడుతుండగా కౌన్సిలర్లు తదితరులు వాగ్వివాదానికి దిగారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ అర్బన్ సిడిపిఒ అర్.మమత, డిప్యూటీ డిఎంహెచ్ఒ గీతావాణి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ ఐలియాస్‌ఖాన్, కౌన్సిలర్లు తిరునగరు నాగలక్ష్మి, మల్గం రమేష్, వంగాల నిరంజన్‌రెడ్డి, చల్లా నాగమ్మవెంకన్నయాదవ్, పొదిల చంద్రకళ, ఉదయ్‌భాస్కర్‌గౌడ్, అమృతం దుర్గాసత్యం, పత్తిపాటి సంధ్యాతనవాబ్, సాదేకాబేగంఖాదర్, చీదెళ్ల సత్యవేణిశ్రీనివాస్, తిరుమలగిరి స్వర్ణరాజం, రవినాయక్, చిలుకూరి రమాదేవి, కుర్రా చైతన్య,సాధినేని స్రవంతిశ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు అమలు చేయడంలో విఫలం

**-ఐద్వా నూతన కమిటి ఏకగ్రీవ ఎన్నిక**



*వేములపల్లి, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త)*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఐద్వా జిల్లా సహాయకార్యదర్శి పాదూరి గోవర్ధన అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని బుగ్గబావిగూడెంలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా సమావేశాన్ని నిర్వహించారు.అనంతరం నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షురాలుగా అలుగుబెల్లి మంజుల, అధ్యక్షురాలుగా మోదుగు సావిత్రమ్మ,కార్యదర్శిగా అనిరెడ్డి మాధవరెడ్డి, ఉపాధ్యక్షులుగా పుట్ట శైలజ, సహాయకార్యదర్శిగా దేవి, కోశాధికారిగా నాగలక్ష్మిలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ మహిళలపై రోజు రోజు అఘాయిత్యాలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని, ప్రభుత్వాలు ఏ మాత్రం పట్టించుకోవడం లేదనిఆరోపించారు. మహిళలకు ఐద్వా ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. వెంటనే ప్రభుత్వాలు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

# పరిపూర్ణ ఆరోగ్యం కోసం బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలి

*వేములపల్లి, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త)*



పరిపూర్ణ ఆరోగ్యం కోసం బాలికలు పౌష్టికాహారం తీసు కోవ ాలని సిడిపిఓ చంద్రకళ అన్నారు. శుక్రవారం దామరచర్ల ప్రాజెక్ట్ పరిధిలోని వేములపల్లి రైతు వేదికలో ప్రాజెక్ట్ లెవెల్ పోషణ్ మాసోత్సవాలను నిర్వహిం చా రు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన చదువు ప్రాధాన్య వివరించారు. కిశోర బాలికలు పోషకాలుకలిగిన ఆకు కూరలు, కూరగాయాలు, చిరుధాన్యాలు తీసుకోవాలని, సమతుల్య అహారం ప్రాధాన్యతను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ లక్ష్మణ్‌నాయక్, డాక్టర్ సుచరిత, ఎపిఎం నిజాముద్దీన్, హెల్త్ సూపర్‌వైజర్ శాంత, అర్ఐ స్పందన, అంగన్‌వాడీసూపర్‌వైజర్లు రజిని, నాగమణి, లక్ష్మి, మాధవి, మల్లేశ్వరి, విజయ, విజయలక్ష్మి, వెంకటమ్మ, నాగరాణి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓ చందా రమేష్‌కు యాదగిరిగుట్ట ప్రసాదం అందజేత

**-శ్రీ స్వామివారి ముక్కు వస్త్రంతో సత్కరించిన జర్నలిస్టులు**

*రాజాపేట (ప్రభాతవార్త):*

రాజాపేట ఎంఈఓగా బా ధ్యతలు స్వీకరించిన చందా రవే ుష్‌ను రాజా ేట మండల జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వ ర్యంలో సన్మానించ ారు. రాజా పేట మండల జర్నలిస్టు అసోసి యేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్ యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసి ంహస్వామి వారి మొక్కు వస్త్రంతో సత్కరించి అభిషేక లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. మి ఠాయి పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా జర్నలిస్టులు చందా రమేష్‌కు అభినందనలు తెలిపారు.



# తపస్ ఆధ్వర్యంలో చందా రమేష్‌కు సన్మానం

*రాజాపేట (ప్రభాతవార్త):*

రాజాపేట మండల విద్యాధికా రి(ఎఫ్ఎసి)గా బాధ్యతలు స్వీకరించిన చందా రమేష్‌కి గురువారం తప స్(టిపియుఎస్) మండల శాఖ పక్షాన ఆత్మీయ సత్కారం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు దుడుకు జానయ్య, పలుగుల రాజు, తమ్మలి శ్రీహరి, మండల బాధ్యులు నెమిల భరత్ కుమార్, పున్న సత్యానంద్, కటకం లక్ష్మణ్, బోల్ల మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువును తలపిస్తున్న పాఠశాల ఆవరణం

### పట్టించుకునే నాధులే కరువయ్యారు

### రాకపోకలకు అవస్థలు పడ్డ విద్యార్థులు

పెన్‌పహాడ్,26సెప్టెంబర్,(ప్రభాతవార్త):

మండలంలోని పొట్లపహాడ్ ప్రాథమికోన్నత పాఠశాల ముందు పాఠశాల ఆవరణలో అకాల వర్షానికి నీరు నిలిచిపోయి చెరువును తలపిస్తోంది.గ్రామంలో సరైన డ్రైనేజీ నిర్మాణం లేకపోవడంతో భారీ నుంచి అతి భారీగా కురుస్తున్న వర్షాలకు నీటి ప్రవాహం వెళ్లడానికి సరైన మార్గం లేకపోవడంతో ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోయింది.ఇదే సందర్భంగా పాఠశాల ఆవరణలో మోకాళ్ల లోతు నీరు చేరడంతో పాఠశాలలోకి రాకపోకలు సాగించడానికి ఉపాధ్యాయులు ,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇలాగే ఉన్నప్పటికీ ఈ సంఘటన పట్టించుకునే నాథులే కరువయ్యారు. ఇప్పటికైనా గ్రామస్థాయి అధికారులు



ఇలాంటి సంఘటనలను పరిశీలించి నివేదికను ఉన్నతాధికారులకు పంపించి తగిన చర్యలు తీసుకోవడానికి కృషి చేయాలని గ్రామస్తులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు కోరుతున్నారు.

# మిషన్ భగీరథ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులుగా రమేష్,హరికృష్ణ

నూతనకల్,27సెప్టెంబర్,(ప్రభాతవార్త):

తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అంజలి రమేష్, ఉపాధ్యక్షులుగా పగిండ్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా బత్తుల రామకృష్ణ,సహాయ కార్యదర్శిగా గంట రామకృష్ణ,కోశాధికారిగా నర్సింగ ఉపేందర్ ,కమిటీ సభ్యులుగా సామ లింగారెడ్డి,అనంతుల సంపత్, కూసు ఉప్పలయనయ, బొడ్డుపల్లి ఉదయ్‌లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య,జిల్లా కమిటి సభ్యులు ముగ్గళ్ల గోపాల్‌లు వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో 16వేల మందికి పైగా మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులుగా పని చేస్తున్నారని,వీరిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పర్మినెంట్ చేసి కనీస వేతనాలు 26 వేలకు పెంచాలని కోరారు. ప్రతి నెల 5వ తేదీలోను వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు ఆర్థాకలితో వారి కుటుంబ సభ్యులు అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు, ఈఎస్ఐ



సౌకర్యం కల్పించకపోవడంతో అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. మెరుగైన వేతనాలకోసం ఆందోళన చేసినపుడు కార్మికవర్గాన్ని బెదిరింపులకు గురి చేయడం సరికాదన్నారు. చట్టబద్దంగా కార్మికులు ఇవ్వవలసిన సౌకర్యాలు కల్పించకపోతే పెద్ద ఎత్తున్నఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు రచ్చ రాము, సైదులు, కొత్వాలా మహేష్,సైదులు,రమేష్,సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# టీజెస్ ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలి

పెన్‌పహాడ్,27సెప్టెంబర్,(ప్రభాతవార్త):

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని టీజెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ కుంట్ల ధర్మార్జున్ అధ్యక్షతన శనివారం నిర్వహించే టీజెస్ ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ బచ్చలకూరి గోపి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ జన సమితి పార్టీ రూపకర్త రాష్ట్ర అధ్యక్షులు ,శాసన మండలి సభ్యులుగా ఎన్నికైన ప్రొ.కోదండరాం ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న సందర్భంగా మండలంలోని తెలంగాణ ఉద్యమకారులు , తెలంగాణ జన సమితి కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమ ప్రజా సంఘాలు, మేధావులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం




కన్వీనర్ పానుగోతు సూర్యనారాయణ, ధరావత్ హుస్సేన్,ధారవత్ చందు,తదితరులు పాల్గొన్నారు.

# మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

పెన్‌పహాడ్,27సెప్టెంబర్,(ప్రభాతవార్త):

మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరచి ప్రజలను మోసం చేస్తుందని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగేందర్ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 10నెలలనుండి రాష్ట్రంలో ముఖ్యమంత్రి అబద్ధపు,బూటకపు మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని,నేటి వరకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలే తప్ప ఏ ఒక్కటీ అమలు కాలేదని,రైతులను పూర్తిగా మోసం చేశారన్నారు. కెసిఆర్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకుల ఆగడాలకు రోజులు దగ్గరపడ్డాయని అన్నారు.రైతుల రుణమాఫీ విషయంలో బ్యాంకు అధికారులు వివిధ కారణాలతో అమాయక రైతులను మోసం చేస్తూ కాలయాపన చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఇకనైనా మార్పు రాకపోతే రైతు పక్షాన మండల బిఆర్ఎస్ పార్టీ ఉద్యమం చేపట్టి పోరాడుతుందని హెచ్చరించారు.మండలంలోని రుణమాఫీకానీ,అయి బ్యాంకు అధికారులతో ఇబ్బంది పడుతున్న రైతుల వివరాలను సేకరించి,వాటిపై తదుపరి కార్యాచరణ ఉంటుందని యుగేందర్ తెలిపారు.

# మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్ రెడ్డికి పితృవియోగం

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలం జాల గ్రామానికి చెందిన మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్ రెడ్డి తండ్రి గొల్లపల్లి కృష్ణారెడ్డి శుక్రవారం మృతి చెందాడు. గత 20 రోజులుగా అనారోగ్యం బారిన పడిన కృష్ణారెడ్డి మృతి చెందగా పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. శనివారం సొంత గ్రామమైన జాలలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు చెప్పారు. 97 సంవత్సరాల వయస్సు గల కృష్ణారెడ్డి మృతి పట్ల మండలంలో రామ్ రెడ్డిని పరామర్శించారు.




# రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్చత హీ సేవ

మోతె ,27సెప్టెంబర్,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని సిరికొండ ఉన్నత పాఠశాలో శుక్రవారం రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీ నిర్వహించి ,వారిచే ప్రతిజ్ఞ చేయించారు. గెలుపొందినవారికి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ సిహెచ్ వరహాలు,ప్రధానోపాధ్యాయులు డి.శ్రీను, ఉపాధ్యాయులు డి.కోటేశ్వర్‌రావు, ఎండి సాజిద్, రాంబాబు,మారయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కులగణన వెంటనే చేపట్టాలి

మోతె ,27సెప్టెంబర్,(ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కుల గణన చేపట్టి రిజర్వేషన్ అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి మట్టిపెల్లి సైదులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో జరిగిన సిపిఐ(ఎం)గ్రామశాఖ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన వెంటనే చేపట్టి స్థానిక సంస్థలకు రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.ప్రజా ప్రతినిధుల పదవీకాలం ముగిసి నెలలు కావస్తున్నా ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలకు సరైన వైద్యం అందించడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందారని విమర్శించారు. అర్హులైన పేదలందరికీ ఫించన్లు, రేషన్‌కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలు అమలు చేయాలని కోరారు.ఇటీవల వర్షాలమూలంగా కూలిపోయిన ఇండ్లకు ,పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో చందా రమేష్‌కు సన్మానం

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన చందా రమేష్‌ను శుక్రవారం టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెనిన్, మహిపాల్ రెడ్డి, మధుసూదన్, రామకృష్ణ, అఖిల్ తదితరులు ఉన్నారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

గుండాల ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని రైతు వేదికలో పోషణ మాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంఓల శిశు సంక్షేమ శాఖ సీడీపీఓ జోష్ణ పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి గ్రామములో అంగన్ వాడి కేంద్రాలల్లో పోషణా మాస కార్యక్రమాలను నిర్వహించి గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, తల్లులకు, వారు తీసుకోవాలసిన పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించామన్నారు. గర్భిణీ స్త్రీలు ఎక్కువవగా ఆకుకూరలు, గుడ్డు, పాలు తీసుకున్నట్లయితే బిడ్డ ఎదుగుదల బాగా ఉంటుందన్నారు. పిల్లలకు తప్పనిసరిగా బాలామృతాన్ని అందించాలని వివరించారు. అంతకుముందు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఓ షామెల్, తహసిల్దార్ జల కుమారి, ఎంపీడీవో దేవిక, డాక్టర్



హైమావతి, ఐసీడీఎష్ సూపర్వైజర్లు యాకుబ్ పాషా బేగం, షమీమ్ బీ, యాసీమ్, స్వప్న, పంచాయతీ సెక్రటరీ బోట్ల విజయ, అంగన్ వాడి టీచర్లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయడం అభినందనీయం

గుండాల ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వాటర్ ఫిల్టర్‌ను పాఠశాల పూర్వ విద్యార్థి దేవనబోయిన ఐలయ్య యాదవ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనము చదువుకున్న పాఠశాలకు అవసరమైన ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు స్వచ్ఛమైన నీటి వసతిని కల్పించాలని ప్రధానోపాధ్యాయురాలు గ్రంధం చంద్రకళ తెలపడంతో దేవనబోయిన ఐలయ్య స్పందించి వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటు చేసి ఇతర పూర్వ విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలిచారని నేతలకు నియాడారు. అలాగే పాఠశాల అభివృద్ధిలో భాగంగా స్థానిక పిఎసిఎస్ చైర్మన్ లింగాల బిక్షం కంప్యూటర్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు ద్యాప



కృష్ణ రెడ్డి, నూతల వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరసరపు యాదగిరి గౌడ్, హజ్ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎండి షర్ఫుద్దీన్, సింగిల్ విండో చైర్మన్ లింగాల బిక్షం, నాయకులు అన్నెపర్తి యాదగిరి, చిందం ప్రకాష్, అత్తి భాస్కర్, ప్రశాంత్, రేవన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ ఉత్తీర్ణులైన విద్యార్థులు దేశానికి వెన్నెముకల నిలవాలి

### -ఐటీఐ రీజినల్ ఆర్‌డిడి రాజా

భువనగిరి ప్రభాతవార్త:

భువనగిరిలోని సిద్దార్ధ, శివసాయి ఐటిఐలలో ఉత్తీర్ణులు అయిన విద్యార్థులకు సర్టిఫికెట్ కాన్వొకేషన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటిఐల హైదరాబాద్ రీజనల్ ఆర్‌డిడి రాజా పాల్గొని సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐటిఐలను దేశం గర్వించే విధంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో ఉన్నదని, ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి, ఐటీఐలపైనా ప్రత్యేక దృష్టి పెట్టి కొత్త ఐటిఐలతో పాటు అద్దె భవనాల్లో నడుస్తున్న ఐటిఐలకు సొంత భవనాలను ఏర్పాటు చేస్తున్నారని, నైపుణ్యం కలిగిన విద్యార్థులుగా అందరినీ తీర్చి దిద్ది మంచి టెక్నీషియన్లుగా ఎదిగే విధంగా కృషి చేస్తున్నారని, విద్యార్థులు అందరూ ఇట్టి అవకాశాన్ని



చేజిక్కించుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి ఐటిఐల కన్వీనర్ హరికృష్ణ, కళాశాలల కరస్పాండెంట్లు కట్టా మోహన్ రెడ్డి, వారల వైశాఖ రెడ్డి, అధ్యాపకులు నాగరాజు, భాస్కర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## చాడ నుండి పిట్టలగూడెం గ్రామాము వరకు బీటీ రోడ్డును మంజూరు చేయాలి

### -కల్లూరి మల్లేశం

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ మండల పరిధిలోని చాడ బీటీ రోడ్డు నుండి పిట్టలగూడెం గ్రామం వరకు బీటీ రోడ్డును మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం తెలిపారు. శుక్రవారం పిట్టలగూడెం గ్రామంలో సీపీఎం పార్టీ గ్రామ శాఖ మహాసభ కాలియా గోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు ఆయన పాల్గొని మాట్లాడుతూ.. యాదాద్రి భువనగిరి జిల్లాలోని అత్యంత వెనుకబడిన ప్రాంతం పిట్టలగూడెం గ్రామం అని ఆ గ్రామానికి కనీస వసులు కల్పించడంలో ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని విమర్శించారు. గతంలో బీటీ రోడ్డు మంజూరు చేయాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పీట్టలగూడెం గ్రామ ప్రజలు చేసిన ఆందోళన పోరాటాల ఫలితంగా గత ఎమ్మెల్యే రెండున్నర కోట్ల బడ్జెట్‌తో బీటీ రోడ్డు మంజూరు చేశారని, దాని పని రెండు సంవత్సరాలు అయినా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని, ఇప్పుడు ఎన్నికైన ప్రజాప్రతినిధి స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చొరవ తీసుకొని పనులు చేపట్టేలా అధికారులను ఆదేశించి పిట్టలగూడెం ప్రజల ప్రధాన సమస్యలు తీర్చాలని అన్నారు. తదనంతరం



సీపీఎం పార్టీ గ్రామ శాఖ నూతన శాఖ కార్యదర్శిగా తుమ్మల మల్లేశం, శాఖ కార్యదర్శిగా కాలియ విజయ్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి బోలగాని జయరాములు, కాలియ గోపాల్, కాలేయ యాకుబ్, చిన్న చందు, కాలియా నాయక్, కాలేయ శంకర్, ఖాళీయా చంద్ర పులి, జైపాల్, మల్లయ్య, అన్వర్, రవి, తుమ్మల వెంకటేష్, కాలియా, రాజేష్, కాలియ రమేష్, కనకయ్య, శౌరయ్య, ఆంజనేయులు, సత్తమ్మ, చిన్నమ్మ, అనసూర్య, జానమ్మ, జగ్గయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ర్రాష్ట కన్వీనర్‌గా సట్టు తిరుమలేష్ నియామకం

రాజాపేట ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర 29వ చాకలి ఐలమ్మ జయంతి కన్వీనర్‌గా రాజాపేట రజక సంఘం అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మూడవసారి నియమితులయ్యారు. గురువారం ఈ సందర్భంగా పలువురు ఆయనను శాలువాతో పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రాజాపేట మండల జర్నలి స్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు తిరుమలేశను సత్కరించారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

గుండాల ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణన బాపూజీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం వద్ద ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చేనేత సహకార సంఘం అధ్యక్షులు దుడక ఉప్పలయ్య మాట్లాడుతూ.. భారత దేశంలో వ్యవసాయం తర్వాత రెండవది చేనేత సహకార రంగంమని, దానిపై ప్రభుత్వానికి అనేక సూచనలు, సలహాలు ఇచ్చిన ఏకైక వ్యక్తి కొండ లక్ష్మణ్ బాబూజీ ఆయన చేనేత సహకార సంఘం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం నాయకులు చిందం ప్రకాష్, సత్యనారాయణ, దోర్నం రమేష్, దోర్నం గోపాల్, పగడాల అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ ఉత్తీర్ణులైన విద్యార్థులు దేశానికి వెన్నెముకల నిలవాలి

### -ఐటీఐ రీజినల్ ఆర్‌డిడి రాజా

భువనగిరి ప్రభాతవార్త:

భువనగిరిలోని సిద్దార్ధ, శివసాయి ఐటిఐలలో ఉత్తీర్ణులు అయిన విద్యార్థులకు సర్టిఫికెట్ కాన్వొకేషన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటిఐల హైదరాబాద్ రీజనల్ ఆర్‌డిడి రాజా పాల్గొని సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐటిఐలను దేశం గర్వించే విధంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో ఉన్నదని, ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి, ఐటీఐలపైనా ప్రత్యేక దృష్టి పెట్టి కొత్త ఐటిఐలతో పాటు అద్దె భవనాల్లో నడుస్తున్న ఐటిఐలకు సొంత భవనాలను ఏర్పాటు చేస్తున్నారని, నైపుణ్యం కలిగిన విద్యార్థులుగా అందరినీ తీర్చి దిద్ది మంచి టెక్నీషియన్లుగా ఎదిగే విధంగా కృషి చేస్తున్నారని, విద్యార్థులు అందరూ ఇట్టి అవకాశాన్ని చేజిక్కించుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి ఐటిఐల కన్వీనర్ హరికృష్ణ, కళాశాలల కరస్పాండెంట్లు కట్టా మోహన్ రెడ్డి, వారల వైశాఖ రెడ్డి, అధ్యాపకులు నాగరాజు, భాస్కర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారికి ఘనంగా సన్మానం

ఆలేరు ప్రభాతవార్త:

ఆలేరు మండల నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీ శుక్రవారం స్థానిక ఎంఆర్‌సిలో పీఆర్‌టియు టిఎస్ ఆలేరు మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పిఆర్టియు మండల అధ్యక్షులు గడసంతల మధుసూదన్, ప్రధాన కార్యదర్శి నారెడ్డి దశమంత రెడ్డి, కే.ఉషారాణి, వీ.రాణి, కె.శ్రీనివాస్, బుష్పాక రాములు, వేణుగోపాల్, బూడిద శ్రీనివాస్, మహమ్మద్ ఖాజా, అలీ, కంతారావు, పోరెడ్డి రంగయ్య, పూల నాగయ్య, సత్యనారాయణ రెడ్డి, సైదులు, సుచరిత, మంగమ్మ, కవిత, రీటా, వసంత, రేష్మ, పద్మ, కుమారి, శ్రీధర్, నరేంద్ర స్వామి, శేఖర్, కిష్టయ్య, సత్యనారాయణ, చిట్టిబాబు పాల్గొన్నారు.



# క్రీడా స్ఫూర్తిని పెంపొందించే విధంగా డివిజన్ క్రీడా పోటీలు ప్రారంభం

నేరేడుచర్ల సెప్టెంబర్ 27 ప్రభాతవార్త





క్రీడా స్ఫూర్తిని పెంపొందించే విధంగా నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా హుజూర్‌నగర్ డివిజన్ స్థాయి అండర్ -17, అండర్ -14 బాల బాలికల కబడ్డీ క్రీడోత్సవాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, కోలాటాల ప్రదర్శనలతో అతిథులకు స్వాగతం పలుకుతూ క్రీడాకారుల మార్చ్‌ఫాస్ట్‌తో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా నేరేడుచర్లమున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యతోపాటు, శారీరక, మానసిక ఆరోగ్యాన్నిచ్చే క్రీడల పట్ల కూడా ప్రాధాన్యత ఉంటుందని, తల్లిదండ్రులందరు తమ తమ పిల్లలను ప్రభుత్వపాఠశాలలో చదివించాలని, తద్వారా సమాజానికి మంచి పౌరులను, మంచి క్రీడాకారులను అందించిన వారు అవుతారని ఆకాంక్షించారు. దాతల సహకారంతో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న ఈ రెండు రోజల దినోత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.సోమ సుందర్‌రెడ్డి, అరబండి రామచంద్రయ్య, కనకదుర్గ ట్రస్ట్ చైర్మన్ వల్లంశెట్ల వెంకటేశ్వరరావు, నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత, నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు మండల విద్యాధికారులు పి.సత్యనారాయణరెడ్డి, పి.చత్రునాయక్, ఇ.కాటయ్య, నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, మాజీ ఎ వీరమాచినేని కృష్ణయ్య, వాసవి క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, నేరేడుచర్ల జిల్లా రిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.మధు, మేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె.పరుశురాం, ప్రముఖులు పెరుగు నాగరాజు, అలవాల శ్రీధర్, పసుపులేటి నర్సింహారావు, ఊట్కూరు సైదులు, ఉపాధ్యాయులు టి.రాఘవరెడ్డి, ఎ.వెంకటేశ్వర్లు, ఎల్.గోపయ్య, కెఆర్.శ్యాంసుందరరావు, కె.యాదయ్య, ఎస్.అనిల్‌కుమార్, కె.సైదులు, డి.ఏసుపాదం, బి.లింగయ్య, పాఠశాల సిబ్బంది నవీన్‌కుమార్, బాబా, నాగమణి, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# లోక కళ్యాణార్ధం మహా రుద్రాభిషేకం

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని ఎన్‌ఎస్పీ క్యాంప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అక్టోబర్ 27న మహా రుద్రాభిషేకం కార్యక్రమానికి రావాలని నియోజకవర్గ పరిధిలోని అన్ని శాఖల ముఖ్య అధికారులకు ఆహ్వానపత్రికను నిర్వహణ కమిటి సభ్యులు ఓరుగంటి నాగ్వేరరావు, ఎడ్ల విజయ్‌లు శు క్రవారం అందజేశారు. ఈసందర్భంగా హుజూర్‌నగర్ సిఐ చరమందరాజుకు, ఇంఛార్జ్ తహసిల్దార్ నాగేందర్‌కు, మండల విద్యాధికారి సైదానాయక్‌కు, ఎస్ఐ ముత్తయ్యకు ఆహ్వాన పత్రికను అందజేశారు. లోక కళ్యాణార్ధం నిర్వహించే మహా రుద్రాభిషేకానికి తప్పనిసరిగా హాజరవుతామని వారన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయవాణిదేవి, మాతంగి ప్రభాకర్, కీతా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ యాకూబ్ పాష అన్నారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా స్థానిక మున్సిపాల్టీ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపాల్టీ పరిధిలోని 13వ వార్డులోని పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేసి స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ తేజావత్ రాజా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, సీనియర్ అసిస్టెంట్లు రంగారావు, సోమయ్య, మెప్మా, ఆర్పీలు, మున్సిపాల్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోమాతకు పూజా కార్యక్రమం

హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో శుక్రవారం గోమాతకు గోపూ జ కార్యక్రమ ం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీగోదావేణుగోపాల భజన మండలి వారిచే భజన కార్య క్రమం జరిపించారు. ఈ కార్యక్రమానికి సహక రించిన అంతటి రాజశేఖర్‌గౌడ్ దంపతులు, మొరిశెట్టి ఉపేందర్‌రావు దంపతులు, కజ్యం అభిలాష్ దంపతులకు ఆలయ కమిటి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి.లక్ష్మణ్‌రావు, ఆలయ అర్చకులు ముదుంబై హరీష్ కుమారాచార్యులు, ఎరగాని గోపాలం, సైదులు, పుష్పావ తి, ఆలయ సిబ్బంది గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని రమేష్, యరగాని ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

నేరేడుచర్ల సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని గురువారం నేరేడుచర్లలో మండల పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పి ంచారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ నియోజకవర్గం పద్మశాలీ సంఘం అధ్యక్షులు గుర్రం మార్కండేయ, జిల్లా పద్మశాలీ సంఘం ఉపాధ్యక్షులు ముశం నరసింహ, చెరుకుపల్లి నరసింహ, నక్క శ్రీనివాస్, పాపాని జగన్నాధంసార్, చిలువేరు సోమశేఖర్, గూడూరు చంద్రయ్య, బాలెన కృష్ణ, రెబ్బ రమేష్, నక్క రాంబాబు, ఏలె శివ, చిట్యాల మధు, ఎర్రమాద శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



హుజూర్ నగర్ వార్త

# నేడు అయ్యప్ప దేవాలయంలో 41వ రోజు పండుగ మహోత్సవం

నేరేడుచర్ల సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈనెల 28న 41వ రోజు పండుగ మహోత్సవం, అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాలను ఆలయ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఆలయ నిర్మాణం చేపట్టి 41 రోజులు పూర్తి అవుతున్న సందర్భంగా వేద పండితులు ఇరువంటి వెంకటరమణశర్మ, సత్యనారాయణశర్మల ఆధ్వర్యంలో ఉదయం 8గం.ల నుండి ప్రత్యేక అభిషేకాలు, హోమాలు, పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారు. అనంతరం మహాపడి పూజా కార్యక్రమాన్ని గురుస్వామి చిన్నపల్లి శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించడానికి ఆలయ కమిటి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసింది. ఎవరైనా పీటల ముందు కూర్చునే దంపతులు ఉంటే ముందుగా ఆలయ కమిటిని సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. 29న అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహాలతో అత్యంత అంరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించనున్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

నేరేడుచర్ల సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం హెల్త్ సూపర్‌వైజర్ డి.వెంకటేశ్వర్లు సూచించారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలోభాగంగా శుక్రవారం మున్సిపాల్టీలోని రామాపురం అంగన్వాడి కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. ఇంటింటికి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. అనంతరం గర్భిణీలు, బాలింతలు, పిల్లలచే సంపూర్ణమైన ఆరోగ్యం కోసం పౌష్టికాహారం తీసుకుంటామని పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య, సునీత, వార్డు ఆఫీసర్ గోపినాథ్, అంగన్వాడి టీచర్ సరిత, ఆశాలు యశోద, సునీత, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సామూహిక కుంకుమార్చనలు

మేళ్లచెరువు సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వచ్ఛత హీ సేవపై కళాజాత బృందం ఆధ్వర్యంలో అవగాహన

**తిరుమలగిరి 27 ప్రభాతవార్త**

స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తిరుమలగిరి మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మెన్ మరియు కమిషనర్ ఆధ్వర్యంలో వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కోసం శుక్రవారం పురపాలక శాఖ, ఫౌండేషన్ ఎన్‌జిఓ సంయుక్తంగా కళాజాత నిర్వహించారు. ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి చుట్టుప్రక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తడి చెత్త, పొడి చెత్త వేరు చేయాలని కళాజాత ద్వారా కళాకారులు అవగాహన కల్పించారు. దీంతో పాటు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా కళాకారులు తమ పాటలు, మాటల ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మెన్, కమిషనర్, మేనేజర్, జూనియర్ అసిస్టెంట్, ఎన్‌విరాన్‌మెంట్ ఇంజనీర్, వార్డు ఆఫీసర్స్, బిల్ కలెక్టర్స్, మెప్మా సిబ్బంది, పురపాలక సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**తిరుమలగిరి 27 ప్రభాతవార్త**

స్వాతంత్ర్య సమరయోధుడు, నైజాం రక్కసికి ఎదురొడ్డి నిలిచిన ధీశాలి తెలంగాణ తొలి దశ, మలి దశ ఉద్యమాల మార్గదర్శి చేనేత సంఘాల రూపకర్త స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని మండల కేంద్రంలోని క్రాస్ రోడ్‌లో శుక్రవారం మండల పద్మశాలి సంఘం, బిసి సంక్షేమ సంఘం, పూలే అధ్యయన వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం నేత మాట్లాడుతూ దేశ ప్రజల కొరకు అహర్నిషలు తన తుది శ్వాస వరకు కృషి చేసిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఆయనకు భారతరత్న అవార్డు ఇవ్వాలని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. సామాజిక తెలంగాణ రాష్ట్ర నాయకులు కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాట స్ఫూర్తితో అందరం కలిసి వెనకబడిన సామాజిక వర్గాలు రాజ్యాధికారం కోసం ఉద్యమించి అందరికి ఆమోదోగ్యమైన సామాజిక తెలంగాణ కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కందుకూరి ప్రవీణ్, జై భారత్ రాష్ట్రనాయకులు దుస్స రాంమూర్తి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సావాని సోమేష్, పద్మశాలి సంఘం నాయకులు తుమ్మ చంద్రమౌళి, చింతకింది సోమనారాయణ, రాములు, వెంకన్న, వెలిశాల పద్మశాలి సంఘం అధ్యక్షుడు సత్తయ్య, మండల పద్మశాలి సంఘం నాయకులు సోమకృష్ణ, మురళీ, గోవర్ధన్, రవి, ఉపేందర్, మధు, శేఖర్, సోమయ్య, ఉమేష్, ఉపేందర్, యాదగిరి, మల్లయ్య, పెద్ద సోమయ్య, దుస్స వేణు, గోపాల్, కిరణ్, అంబాదాస్, కృష్ణమూర్తి, మురళీ, రాజు, సోమనర్సయ్య, శ్రీను, సూర్యనారాయణ, శంబయ్య పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**తిరుమలగిరి 27 ప్రభాతవార్త**



స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ పోరాట ఉద్యమ యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని తిరుమలగిరి మున్సిపాలిటీ కార్యాయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ శాగంటి అనసూయ రాములు లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బుచ్చిబాబు, వార్డు ఆఫీసర్లు, కళాకారుల బృందం తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలవ ాలవేసి నివాళులర్పి ంచా రు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఝాన్సీ లక్ష్మీబాయి మాట ్లాడ ుతూ.. తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతో కృషి చేసిన ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ జె.వినోద్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, ఏపీఓ లింగంపల్లి నరసయ్య, ఉపాధి హామీ టీఏలు, ఎఫ్‌ఏలు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బడుగుల ఆత్మగౌరవానికి ప్రతీక కొండా లక్ష్మణ్‌బాపూజీ

**త్రిపురారం,27సెప్టెంబర్,ప్రభాతవార్త:**



ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు , తెలంగాణ ఉధ్యమ కారుడు,బడుగుల ఆత్మగౌరవానికి ప్రతీక కొండా లక్ష్మణ్ బాపూజి అని పలువురు కొనియాడారు. శుక్రవారం ఆయన జయంతి సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గాజుల ప్రమీల కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిదంగా మండల పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు.కొండా లక్ష్మణ్‌బాపూజీ స్ఫూర్తితో పని చేయాలని అన్నారు.ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయన త్యాగానికి గుర్తుగా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి ఆయన పేరు పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలోఎంపివో నారాబత్తోజు సుధీర్‌కుమార్, కార్యాలయం పర్యవేక్షకులు అలుగుబెల్లి దయాకర్‌రెడ్డి,ఏపివో శ్యామల,ఆర్‌ఐలు గుండెబోయిన సైదులు యాదవ్, సంతోషి, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్, ఆయా కార్యాలయాల సిబ్బంది పిట్టల నర్సింహ,లక్ష్మి,అనీఫా,రమేష్, కలకొండ శివ, మంజుల,తదితరులు ఉన్నారు.అదేవిదంగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి వేడుకలను పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజేందర్ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## తుంగతుర్తి వార్త

# కొండాపురంలో 100 కేవీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

**మోత్కూర్ ప్రభాతవార్త:**



మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురంలో శుక్రవారం 100 కేవీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపెల్లి వెంకటయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీ నరసింహా రెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, నాయకులు దబ్బేటి రమేష్, మన్నే మల్లయ్య, కారుపోతుల శ్రీను, లెంకల వేణు, మన్నే నర్సింహా, మొలకల మధు, మన్నే రామ చంద్రయ్య, మన్నే శ్రీను, మన్నే నవీన్, రైతులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా మందులు అమ్మితే చర్యలు తప్పవు

**మోత్కూర్ ప్రభాతవార్త:**



మోత్కూర్ మండలంలోని దత్తప్పగూడెంలో పోలెబోయిన బిక్షపతికి చెందిన లైసెన్స్ లేని ప్రాంగణంలో నిల్వ చేసినటువంటి మందులను సీజ్ చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ జె.అర్విన్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు వ్యక్తిపై డ్రగ్స్ అండ్ కెమిస్ట్ యాక్ట్, 1940 ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని, తదుపరి సీజ్ చేసినటువంటి మందులను రమణపేట్ జీఎఫ్‌సీఎం కోర్టు వారికి అప్పజెడం జరిగిందని అన్నారు. సీజ్ చేసినటువంటి మందుల విలువ సుమారుగా రూ.30వేలు ఉంటుందని పేర్కొన్నారు.

# టిఎస్ యుటిఎఫ్ మహాసభలను విజయవంతం చేయండి

**తిరుమలగిరి 27 ప్రభాతవార్త**



టిఎస్ యుటిఎఫ్ తిరుమలగిరి మండలం మహాసభ స్థానిక కార్యా లయంలో శుక్రవారం నిర్వహిం చారు. ఈ సమావేశానికి టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సున్నపోజు సో మయ్య, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ పల్లె అనిల్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 29, 30 తేదిల్లో సూర్యాపేటలో నిర్వహించే టిఎస్ యుటిఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డిఏలను విడుదల చేయాలని బదిలీలలో వివిధ మండలాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే విడుదల చేసి వారి యొక్క నూతన పాఠశాలలకు పంపించాలని కోరారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ నూతన మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులు చిల్లంచెట్టి రవిందర్, ప్రధాన కార్యదర్శి కాటి వెంకటయ్య, ఉపాధ్యక్షులు జిల్లపల్లి జానయ్య, మహిళ ఉపాధ్యక్షురాలు నాగమ్మ, కోశాధికారి రహీం, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ మండల కన్వీనర్ యాదయ్య, జిల్లా ప్రతినిధులుగా శ్రీనివాసచారి, ఎల్లయ్య ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో మండల మాజీ అధ్యక్షులు చల్లగుండ్ల సోమయ్య, నాగయ్య, నాగార్జున, రవి, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలని వినతి

చింతపల్లి,27సెప్టెంబర్,ప్రభాతవార్త:



చింతపల్లి గ్రామంలో వీధి కుక్కలు గ్రామల్లో ప్రజలు ,చిన్నపిల్లలపై విరుచుకుపడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని ,వాటి బారినుండి కాపాడాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ, ఎమ్మార్వో కార్యాలయంలో గ్రామ ప్రజలు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వీధికుక్కలు విపరీతంగా వాడవాడలో తిరుగుతూ ఉన్నాయని, గతంలో అధికారులకు విన్నవించినా స్పందించడం లేదన్నారు. గత రెండు రోజుల క్రితం 2 సంవత్సరాల వయస్సు ఉన్న చిన్నారిపై దాడి చేసి గాయపరిచాయని అన్నారు. వీధుల్లోంచి స్కూలుకు వెళ్లే విద్యార్థులపై పలు మార్లు దాడి చేయడం జరిగిందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధికుక్కల బెడదనుండి ప్రజలను కాపాడాలని కోరారు. ఈ విషయంపై అధికారులు స్పందించకపోతే గ్రామ ప్రజలు అఖిల పక్షం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెన్నం శేఖర్, మోర వెంకటరమణ, కంచుకట్ల సాయిప్రసాద్, గంట జగదీష్, సోమరాజు ప్రదీప్, సోమరాజు సాయికుమార్; కంచుకట్ల ప్రవీణ్;లక్ష్మణ్, నరసింహ, శివ, తదితరులు పాల్గొన్నారు.

## జివో 25 ఉత్తర్వులను సవరించాలి

చింతపల్లి ,27సెప్టెంబర్,ప్రభాతవార్త:



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జివో 25 ఉత్తర్వులను వెంటనే సవరించాలని చింతపల్లి స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులు అన్నారు. శుక్రవారం భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయ పోస్టులను నిర్ణయించడం సబబు కాదని, ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గుణాత్మక విద్యను పెంపొందించ దానికి ,1నుండి 5 తరగతులవరకు 18 సబ్జెక్టులు బోధించడం కోసం ఉపాధ్యాయుల సంఖ్య పెంచాలికానీ కుదించడం సరికాదన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికొక ఉపాధ్యాయుడిని, సిఎస్ హెచ్ఎంను నియమించాలని నిరసన తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయసంఘాలనాయకులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన గంగనబోయిన యాదయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి తెలంగాణ డైయిరీ డెవలప్మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ సంస్థ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి అండగా నిలిచారు. శుక్రవారం గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా అమిత్‌రెడ్డి పంపించిన రూ. 10వేల నగదును కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబానికి అంద జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేటి యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపిటిసి సభ్యులు పోలగోని స్వామి, సోషల్ మీడియా ఇంచార్జి పట్ల జనార్ధన్, యాదవ సంఘం అధ్యక్షులు బొడ్డు శ్రీను, ఉయ్యాల నరేష్, మర్రి రమేష్, బొంగు శంకర్, మేడ బోయిన శ్రీనివాస్, మర్రి శ్రీకాంత్, కురుపాటి లింగయ్య, మర్రి అశోక్, మందుగుల కుమార్, మర్రి యాదయ్య, బొడ్డు నర్సింహ పాల్గొన్నారు.

## రుణమాఫీ కాని రైతులు కుటుంబ నిర్ధారణ చేసుకోవాలి

...ఏవో శ్రావణకుమారి



**చింతపల్లి ,27సెప్టెంబర్,ప్రభాతవార్త:** రేషన్ కార్డు లేక 2 లక్షల రుణమాఫీ కాని రైతులు కుటుంబ నిర్ధారణ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి శ్రావణ కుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చింతపల్లి మండల పరిధిలో భూమి కలిగి ,చింతపల్లి మండలంలోని బ్యాంకులో పంట రుణం తీసుకొని రేషన్ కార్డు లేని కారణంగా రుణమాఫీ కానివారు కుటుంబ నిర్ధారణ కోసం వారి ఆధార్‌కార్డు,కుటుంబ సభ్యుల ఆధార్ జిరాక్స్ లతో ధృవీకరణ పత్రాన్ని జతపరిచి మండల వ్యవసాయశాఖను సంప్రదించి కుటుంబ నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. బ్యాంకులో పంట రుణం తీసుకున్న రైతులు రేషన్ కార్డు లేని కారణంగా రుణమాఫీ కానివారు ఇంకా 215 మంది ఉన్నట్లు ఆమె తెలిపారు.

## నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న ఎమ్మెల్యే

దేవరకొండ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:



ఓ నిరుపేద కుటుంబానికి ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అండగా ఉంటానని ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. చింతపల్లి మండలం పాలెంతండా గ్రామానికి చెందిన నేనావత్ సూర్యనాయక్ అనే వ్యక్తిగత సంవత్సరం మరణించడంతో పేదరికంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న మృతుని కుటుంబ పరిస్థితి గురించి తెలుసుకున్న బాలు నాయక్ చలించి పోయారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి శుక్రవారం పట్టణంలో స్థానిక ఆర్డీవో కార్యాలయంలో మృతుడు సూర్యనాయక్ కుటుంబానికి రూ. 3ఎకరాల భూమిని కేటాయిస్తూ పట్టా పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. అలాగే మృతుని కుమారునికి అవుట్ సోర్సింగ్ ఉద్యోగాన్ని కల్పిస్తూ నియామక పత్రాన్ని కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీరాములు, డిఎస్‌పి గిరిబాబు, సిరాజ్ ఖాన్, హరి నాయక్, కిన్నెర హరికృష్ణ, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సకాలంలో స్పందించి వృద్ధుని ప్రాణాలు కాపాడిన సాగర్ పోలీసులు

నాగార్జునసాగర్ 27 ప్రభాతవార్త



నాగార్జునసాగర్ కొత్త వంతెన పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకోబోయి వృద్ధుని సాగర్ పోలీసులు కాపాడారు. సాగర్ ఎస్ఐ సంపత్ తెలిపిన వివరాల ప్రకారం హాలియా శాంతినగర్‌కు చెందిన దొడ్డి పాండయ్య మతి స్థిమితం లేక శుక్రవారం కొత్త వంతెనపై నుంచి దూకడానికి ప్రయత్నిస్తూ ఉండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సిబ్బందితో వెళ్లి అతనిని కాపాడి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. మతి స్థిమితం లేని వ్యక్తిని కాపాడి మానవత్వాన్ని చూపిన సాగర్ పోలీసులను స్థానికులు కుటుంబ సభ్యులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమకారుడు బలహీనవర్గాల సంక్షేమం కోసం పాటుపడిన కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికీ ఆదర్శవంతం అని అధికారులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసినివాళులు అర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన అంబటి అంజయ్య

కట్టంగూర్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



కట్టంగూర్ మండల విద్యాధికారిగా మండలకేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య శుక్రవారం ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు నుంచి ఉత్తర్వులు అందుకుని బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయనను ఎంపిడిఓతోపాటు కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి అంబటి అంజయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఎంపిఓ చింతమల్ల చలపతి, సిఆర్‌పిలు పోలగోని రవికుమార్‌గౌడ్, పోలగోని లింగయ్య, ఎంఆర్‌సి సిబ్బంది అంజయ్య, రామలింగయ్య ు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి మాజీ సర్పంచి యర్కల జానయ్యగౌడ్

మాజీ జడ్పీటిసి మాద యాదగిరి



**కట్టంగూర్,సెప్టెంబర్ 27,ప్రభాతవార్త** ఇటీవల మృతిచెందిన కట్టంగూర్ మాజీ సర్పంచి యర్కల జానయ్యగౌడ్ అందరివాడు అని, పేదల పక్షపాతి అని మాజీ జడ్పీటిసి మాద యాదగిరి పేర్కొన్నారు. మండలకేంద్రంలో జరిగిన కట్టంగూర్ మాజీ సర్పంచి యర్కల జానయ్యగౌడ్ దశదినకర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఈసందర్భంగా జానయ్యగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా మండలకేంద్రానికి జానయ్యగౌడ్ చేసిన సేవలను కొనియాడారు. నిరంతరం కట్టంగూర్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేసిన నాయకుడని యర్కల జానయ్యగౌడ్ సేవలను కొనియాడారు. ఈసందర్భంగా జానయ్యగౌడ్ భార్య యర్కల దుర్గమ్మ, కుమారులైన యర్కల రవికుమార్‌గౌడ్, యర్కల శ్రీనివాస్‌గౌడ్‌ను పరామర్శించారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గాదగోని కొండయ్య, మిట్టపల్లి శివశంకర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పోగుల చంద్రయ్యగౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, గుండు శేఖర్‌గౌడ్, గోశిక అంజన్‌కుమార్, యర్కల సైదులుగౌడ్, ఐతగోని సైదులుగౌడ్, చెవుగోని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫి చేయలేకపోతే రాజీనామా చేయాలి

రోడ్డెక్కిన రైతన్నలు..మద్దతుగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతే వెంటనే గద్దె దిగాలని నార్కట్‌పల్లి మండల రైతులు బిఆర్ఎస్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య, నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం చిరుమర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల ధర్నాలో ఆయన మాట్లాడుతూ ఎటువంటి షరతులు, కొర్రీలు లేకుండా ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు వెంటనే రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికే వెన్నెముకైన రైతులపై చిన్నచూపు తగదని, పూర్తి స్థాయిలో రుణమాఫీ చేసేదాకా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ధర్నాలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, చెర్వుగట్టు మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ, మాజీ ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మండల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి, పరిశుభ్రత పట్ల శ్రద్ధ చూపాలి

### - డిపిఓ, మండల స్పెషల్ ఆఫీసర్ పద్మ

మేళ్లచెరువు సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల స్థాయి అన్ని శాఖల జనరల్ బాడీ సమావేశంలో కో ఆపరేటివ్ బ్యాంకుల జిల్లా అధికారి, మ ండల స్పెషల్ ఆఫీసర్ ఎస్.పద్మ, ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామాల అభివృద్ధి పట్ల, పరిశుభ్రత పట్ల ప్రత్యే క శ్రద్ధ చూపాలని కోరారు. అన్ని గ్రామాలల్లో ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్నారని, దోమలను నివారించాలని, మురికి నీటిని వెంటనే తొలగించాలని, ప్ర తి రోజు అన్ని వురవీధుల్లో దోమల మందులు పిచికారీ చేయాలని, ఫాగింగ్ చేయాలని అన్నారు. ప్రజలకు కలుషితమైన తాగు నీరు అందకుండా చూడాలని, మం చి నీటి ట్యాంకులను శుభ్రపరచాలని, నీటి సరఫరాలో పైపు లీకేజీలు ఉంటే వెంటనే కొత్త పైపులు వేయాలని అన్నారు. మొక్కల పెంపకంనకు ప్రాధాన్యత ఇవ్వా లన్నారు. శానిటేషన్, క్లోరినేషన్, ప్లాంటేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలన్నీ సక్రమంగా ప్రజలకు అందేవిధంగా చూడాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నా భోజనం నాణ్యతగా ఉండాలని, అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారములను సక్రమంగా గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు అందాలని అన్నారు. తహసిల్దార్ పోలేని జ్యోతి, మోసిన్‌బాబా, మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి, ఎస్ఐ పరమేష్, డాక్టర్ సీతామహాలక్ష్మి, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, ఏపివో కన్నెకంటి శైలజ, ఏపిఎం రామిశెట్టి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి జాకోతు పద్మ, ఐసిడిఎస్ అధికారులు దేవిశెట్టి రమణ, మండల విద్యుత్ అధి కారి వెంకటేశ్వరరెడ్డి, అభిమున్నాసా బేగంతోపాటు పలు శాఖల అధికారులు మాట్లాడుతూ తమ తమ శాఖల ప్రగతి నివేదికలను వివరించారు. ఈ సమావేశంలో ఎంపివో తిరునగరు గోపి, సీనియర్ అసిస్టెంట్ గోపిశెట్టి చంద్రకళతోపాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## రైతుల అభివృద్ధికోసం 'కృషి' : సాందీప్ కోణం

కట్టంగూర్,సెప్టెంబర్ 27,ప్రభాతవార్త

దేశానికి వెన్నెముకగా ఖ్యాతి గాంచిన రైతుల అభివృద్ధి కోసం కృత్రిమ మేధస్సును మేళవించి కోణం ఫౌండేషన్ 'కృషి' అనే కార్యకు మాన్ని నిర్వహిస్తుందని సంస్థ వ్యవస్థాపకులు సాందీప్ కోణం పేర్కొన్నారు. ఇండియన్ మినిస్ట్రీ ఆఫ్ ఎక్స్టర్నల్ అఫైర్స్ ఆధ్వర్యంలో ఇండియన్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ విభాగం నిర్వహిస్తున్న 'మేనేజ్' కార్యక్రమంలో భాగంగా ప్రమోషన్ ఆఫ్ పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ ఇన్ అగ్రికల్చర్ అండ్ అలైడ్ సెక్టార్స్ కింద వివిధ దేశాలకు చెందిన 29 మంది అంతర్జాతీయ శిక్షణ అధికారులు శుక్రవారం కట్టంగూర్ మండలంలోని గంగదేవిగూడెంవద్ద గల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ అమిటిష్ సంస్థను



సందర్శించారు. ఈసందర్భముగా ఏర్పాటు చేసిన సమావేశంలో కోణం ఫౌండేషన్ వ్యవస్థాపకులు సాందీప్ కోణం అతిథిగా పాల్గొని మాట్లాడారు. వ్యవసాయరంగంలో ఎదురయ్యే సవాళ్లకు పరిష్కారం చూపుతూ రైతులు అధిక దిగుబడి సాధించేలా తమ సంస్థ చేయూతనిస్తుందన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం రోజున సౌత్ సూడాన్, శ్రీలంక, సిరియా, టోంగా, టాంజానియా, ట్రినిడాడ్, టొబాగో దేశాలకు చెందిన అధికార వ్యవసాయ ప్రతినిధులను కలసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఐక్యరాజ్య సమితి ప్రకటించిన విధంగా అన్ని దేశాలలో పర్యాటకం, శాంతి పరిడవిల్లాలని ఆకాంక్షించారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతులు తమ ఉత్పత్తులను నేరుగా విక్రయించుకునేందుకు తాము సహకారం అందిస్తున్నామన్నారు. దీనికోసం ఉత్పత్తులకు సంబంధించిన బ్రాండింగ్ ప్రివ్యూను ఎఫ్ఐఒ సలహాదారు, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, చైర్‌పర్సన్ చౌగోని సైదమ్మతో కలసి సాందీప్ కోణం ప్రారంభించారు. ఖరీదైన ఆధునిక వ్యవసాయ పరికరాలను మార్కెట్ కన్న తక్కువ ధరకు అందజేసేందుకు (అద్దె ప్రాతిపదికన) డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ కూడా ప్రారంభించారు. ఈ నదుపాయం వల్ల రైతులు తమ వాట్సప్ నంబర్ ద్వారా సులువుగా అద్దెకు తీసుకొని వినియోగించుకోవచ్చునన్నారు. ఇందులో భాగస్వామ్యులైన వ్యవసాయ మంత్రివర ్రతి నిధులందరికీ కోణం ఫౌండేషన్, కట్టంగూరు రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ సంయుక్తంగా మెమెంటోలను అందజేసి సత్కరించారు. ఈకార్యక్రమంలో మేనేజ్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీకాంత్, సంస్థ ప్రతినిధులు బి.రమేష్, పి.లింగారెడ్డి, బి.మహేష్, పి.అంజి తదితరులు పాల్గొన్నారు.



# అభ్యర్థుల నిరీక్షణకు తెర

**సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రారంభం**

**ఇచ్చిన హామీ నిలుపుకున్న ప్రభుత్వం**

**నెలకు వేతనం రూ. 31,080**

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 391 మంది అభ్యర్థులకు ప్రయోజనం**

ప్రభాతవార్త, సూర్యాపేట :

అహర్నిశలు శ్రమించారు కోచింగ్‌లకు వెళ్లారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి వెనుకాడకుండా వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోచింగ్‌లకు వెళ్లి డిఎస్సీకి సిద్దమయ్యారు. ప్రవేశ పరీక్ష రాశారు. అయినప్పటికి ఎంతో మంది అభ్యర్థులు నష్టపోయారు. నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. 2008 డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేస్తామని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ని నిలుపుకున్నారు. ఎట్టకేలకు 2008 డీఎస్సీలో నష్టపోయిన అభ్యర్థులకు కాంట్రాక్టు పద్దతిలో సెకండరీ గ్రేడ్ టీచర్స్‌గా నియమిస్తామని ప్రభుత్వము నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇచ్చిన హామీ నిలుపుకునేందుకు ప్రభుత్వము కాంట్రాక్ట్ పద్దతిలో సెకండ్ ది గ్రేడ్ టీచర్స్ గా నియమించేందుకు ప్రక్రియను ప్రారంభించింది. శుక్రవారం నల్లగొండలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 391 మంది అభ్యర్థులకు ప్రయోజనం కలుగుతుంది. సుమారు రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వారికి న్యాయం జరుగుతుంది. నిరీక్షణకు తెరపడేలా ప్రభుత్వము చర్యలు తీసుకుంది. దీంతో 2008 డీఎస్సీలో నష్టపోయిన అభ్యర్థులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేస్తున్నారు. శుక్రవారం ప్రారంభమైన ఈ ప్రక్రియ అక్టోబరు 5వ తేదీ వరకు కొనసాగుతుందని అధికారులు తెలిపారు. నల్లగొండ డిఇఒ కార్యాలయంలో వెరిఫికేషన్ జరుగుతుంది. అభ్యర్థులు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను తీసుకొని వెరిఫికేషన్కు హాజరు కావాలని విద్యాశాఖ అధికారులు సూచించారు. 2008 డిసెంబర్ ఆరవ తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వము 35వేల పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. అందులో 30% సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులను డీఈడి చేసిన వారికి ప్రత్యేకంగా కేటాయించారు. ఈ నేపథ్యంలో బీఈడీ అభ్యర్థులు మార్కులలో ముందు వరుసలో ఉన్నప్పటికీ నష్టపోయారు. 2008 నుంచి న్యాయం చేయాలని పోరాటాలు చేశారు. ఉద్యోగాలు ఇవ్వాలని కోర్టులను ఆశ్రయించారు. కోర్టు తీర్పులు కూడా అభ్యర్థులకు అనకూలంగా వచ్చాయి. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థులకు కాంట్రాక్టు పద్దతిలో ఎస్‌జిటి పోస్టులు ఇస్తామని విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ సూచన మేరకు నిర్ణయించారు. వీరికినెలకు రూ. 31,080 రూపాయలు వేతనము చెల్లించనున్నారు. ఇది ఇలా ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 391 మందికి ప్రయోజనము కలుగుతుంది. అయితే అందులో కొందరు ఇతర ఉద్యోగాలు వచ్చి వెళ్లిపోయారు. సుమారు 250 మంది అభ్యర్థులు హాజయ్యే అవకాశం కనిపిస్తుంది. వెబ్‌సైట్లో వెరిఫికేషన్ పత్రాన్ని విద్యాశాఖ అధికారులు అందుబాటులో ఉంచారు. సదరు పత్రాలను భర్తీ చేసి కాంట్రాక్టు పద్దతిలో ఉద్యోగం చేసేందుకు అంగీకరిస్తూ సంతకం చేయాల్సి ఉంటుంది. అంగీకార పత్రాన్ని సర్టిఫికెట్ల వెరిఫికేషన్ సమయంలో అభ్యర్థులు అధికారులకు అందజేయాలి. ఇది ఇలా ఉండగా 1967–69 మధ్యకాలంలో జన్మించిన వారు కూడా డీఎస్సీ రాశారు. కొంతమందికి ఇప్పటికే 57 సంవత్సరాలు దాటాయి అయినప్పటికీ ఉద్యోగంలో చేరేందుకు సిద్దంగా ఉన్నారు. కాగా డిఈడి అభ్యర్థులకు ఎస్జీటీ పోస్టులు కేటాయించడంతో తీవ్ర అన్యాయానికి గురయ్యారు. మొక్కవోని ధైర్యంతో 16 సంవత్సరాల పాటు సుదీర్ఘ పోరాటం చేశారు. న్యాయం జరుగుతుందని నమ్మకంతో ముందడుగు వేశారు. కోర్టులను ఆశ్రయించారు. ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారు. జీవనం సాగిస్తున్నారు. కోర్టు తీర్పులు అనుకూలంగా రావడం రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన హామీ నిలుపుకోవడంతో ఎట్టకేలకు కాంట్రాక్టు ఎస్జిటి ఉద్యోగాలను సాధించుకున్నారు. వారు చేసిన పోరాటానికి ఫలితం దక్కింది. ఉద్యోగాలపై ఆశలు వదులుకున్న వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చి ఉపశమనం కల్పించింది. దీంతో 2008 నష్టపోయిన డీఎస్సీ అభ్యర్థులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన కొండా లక్ష్మణ్ బాపూజీ

### కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

ప్రభాతవార్త, సూర్యాపేట :

తెలంగాణ ప్రజల అభివృద్ది ఆకాంక్షలను నెరవేర్చిన ప్రజాసేవ పారాయణుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ఈరోజు కలెక్టరేట్ సమావేశ మందిరం నందు కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రజల అభివృద్ధి కొరకు, ఆశయాల కొరకు ఎంతో కృషి చేశారని, తెలంగాణ వెనుకబాటుతనాన్ని రూపుమాపడానికి దిశ, నిర్దేశం చేశారని ప్రజల మౌలిక సౌకర్యాలు, ఆర్థికంగా బలపడాలని ఎన్నో పోరాటాలు చేశారని ఆయన పోరాటాల వలన తెలంగాణ గతంలో ఎలాగ ఉందో, ప్రస్తుతం తెలంగాణ ఎలా ఉందో తెలుసుకోవాలని అన్నారు. విద్యార్థులు తెలంగాణ చరిత్ర, పోరాటాలు, త్యాగాలు గురించి తెలుసుకోవాలని, అట్టి ఆశయాలను, కృషిని ఎప్పుడు గుర్తుచుకోవాలి ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను, కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనసూర్య, జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి లత, కలెక్టరేట్ సూరిండెంట్ పద్మారావు, బిసి జిల్లా అధ్యక్షుడు చల్లమల్ల నరసింహ, బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణ, సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ జుట్టుకొండ సత్యనారాయణ, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు తప్పట్ల శ్రీరాములు, పెరిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రాంబాబు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు గోగుల రమేష్, గండూరి రమేష్, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పాశం అనంతరావు, మాల మహానాడు అధ్యక్షులు తల్లమల్ల హస్సేన్, బీసీ ఉద్యోగ సంఘం నాయకులు బెల్లంకొండ రామ్మూర్తి టీఎన్జీవో జిల్లా సెక్రెటరీ దున్న శ్యామ్, టిఎన్జీవో జిల్లా కార్యదర్శి బట్టు గోపి, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**-తెలంగాణ ఉద్యమం కోసం జీవితాన్ని అంకితం చేసిన నాయకుడు, లాయరుగా మరువలేని సేవలందించారు**

*భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):*

స్వతంత్ర సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా శుక్రవారం పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ దవఖానాలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ తొలి, మలి దశలలో మంత్రి పదవిని త్యాగం చేసి ఉద్యమంలో పాల్గొన్న గొప్ప నాయకుడని, అతని ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి మన వంతు ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, పట్టణ పద్మశాలి ప్రముఖులు, అధ్యక్షులు బింగి బిక్షపతి, కైరం కొండ వెంకటేశ్వర్లు, బడుగు నరసింహ, వంగరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



**-బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో**

బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దుర్గాభతి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షుడు సంజయ్ గనాటే, యాదాద్రి జిల్లా ఓబీసీ ఇన్చార్జి పోచారం కౌన్సిలర్ గొంగళ్ల మహేష్, ఓబీసీ ఆఫీస్ సెక్రటరీ పిట్టల చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ, తంగేళ్లపల్లి గిరీధరాచారి, పసులాది రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**- మండల విద్యాధికారి వెంకటరెడ్డి**

*మేళ్లచెరువు సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త*



స్థానిక మండల విద్యాకార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రైవేట్ పాఠశాలల యజమానుల సమావేశంలో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో, తరగతి గదుల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, దోమలను నివారించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల సంఘం తరపున ఎంఈఓను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో మునగాల పాపిరెడ్డి, సముద్రాల రమణ కుమార్, కొండలు, నరి ్సంహారావు, రమేష్‌తోపాటు ప్రైవేట్ పాఠశాలల యజమానులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంఈఓగా కేతిరెడ్డి రఘురాం రెడ్డి

*మోటకొండూర్ (ప్రభాతవార్త):*



మోటకొండూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న కేతిరెడ్డి రఘురామిరెడ్డి ఎంఈఓ పదోన్నతి పొంది శుక్రవారం పదవీ బాధ్యతలను చేపట్టిన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, భాగ్యశ్రీ, రాజశేఖర్ రెడ్డి, భవాని, విశ్వరూపం సుధారాణి, చొల్లేటి శ్రావణ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు సన్మానించి, అభినందించారు.

## వీరవెల్లి గ్రామానికి సిటీ బస్సు ప్రారంభం

*భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):*



మండల పరిధిలోని వీరవల్లి గ్రామానికి నూతనంగా బస్సు సన్ని వేసిన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన విద్యార్థులు, వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి ఆర్టీసీ బస్సును ఉప్పల్ నుండి వీరవెల్లికి పొడిగించినందుకు శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బస్సుకు పూజలు చేసి ఆనందం వ్యక్తం చేశారు.

## మేళ్లచెరువు యుటిఎఫ్ అధ్యక్షునిగా ఆంజనేయులు

*మేళ్లచెరువు సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్లచెరువులో శుక్రవారం జరిగిన యుటిఎఫ్ మండల స్థాయి సమావేశంలో యుటిఎఫ్ మండలశాఖ అధ్యక్షునిగా ఆంజనేయులు, ప్ర కార్యదర్శిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా శ్రీమన్నారాయణ, రహానా బేగం, కోశాధికారిగా వీరయ్య, ఆడి టర్ గా సుధాకర్, కన్వీనర్‌గా జాన్‌మియా, వీరన్నలను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాల్లో సంఘ జిల్లా నాయకులు శ్రీనివాసరావు, నాగేశ్వరరావుతోపాటు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

*మోటకొండూర్ (ప్రభాతవార్త):*



స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ కోసం సర్వస్వం ధారపోసిన త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఇందిరా, సబ్ రిజిస్టర్ తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో తహసిల్దార్ శాంతి లాల్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ యశోద, సీనియర్ అసిస్టెంట్ జయశ్రీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది సబ్ రిజిస్టర్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

*వలిగొండ (ప్రభాతవార్త):*



పట్టణంలోని బీసీ కాలనీలో ఇటీవల మృతి చెందిన కూర శివమ్మ, బోదాసు బుచ్చిమల్లు, గ్రామపంచాయతీ కార్మికుడు బుంగమట్ల శంకరయ్య ఇటీవల కాలంలో అనారోగ్యాలతో మృతి చెందగా ఒక్కొక్కరికి కుటుంబాలకు రూ.5వేలు చొప్పున స్థానిక భాస్కర్ మెడికల్ షాప్ యాజమాని, కాంగ్రెస్ నాయకుడు కొండూరు భాస్కర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, బత్తిని సైదులు, కాసుల వెంకటేశం, కొండూరు సాయి, ఎంఎస్ గౌడ్, బత్తిని నగేష్, గొలుసుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## హేమ్లతండాలో ఆరోగ్య శిబిరం

*మేళ్లచెరువు సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త*



మండలంలోని హేమ్లతండాలో శుక్రవారం నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో విద్యార్థులకు, గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య సిబ్బంది, గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ప్రతి ఒక ్కరు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమాలలో డాక్టర్ సీతా మహాలక్ష్మి, కనిశెట్టి నాగేంద్రబాబు, వైద్య సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార ్యకర్తలు, అధిక సంఖ్యలో విద్యార్థులు, ప్రజలు పాల్గొనా ్నరు.

## మంగలికుంటతండాలో ముమ్మరంగా శ్రమదానం

*మేళ్లచెరువు సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త*

మండలంలోని మంగలికుంటతండాలో శుక్రవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో భాగంగా పురవీధుల పరిశుభ్రత, మురికి కాలువల పరిశు ్భ్రత, మురికి నీటిని తొ లగించుట, చెత్తను తొలగించుట, పిచ్చి మొక్కలను తీసివేయుట, దోమల మందు పిచికారీ చేయుట, ఫాగింగ్ చేయడం శ్రమదానం ద్వారా ముమ్మరంగా నిర్వహి ం చారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పంచాయితీ కార్యదర్శి గుగులోతు నాగలక్ష్మితోపాటు వైద్య సిబ్బంది, గ్రామ పంచాయితీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నియోజకవర్గస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు సుజాతకు సన్మానం

*రాజాపేట (ప్రభాతవార్త):*

రాజాపేట మండలంలోని కురారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు సుజాత నియోజకవర్గ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. శుక్రవారం ఉత్తమ ఉపాధ్యాయురాలు కవితను మాజీ విద్యా కమిటీ చైర్మన్ పాండవుల బసవయ్య గౌడ్, ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి, ఉపాధ్యాయులు పరమేశ్వరులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి సంతాపం తెలిపి, సాయం చేసిన మాజీ ఎంపీటీసీ

*రాజాపేట (ప్రభాతవార్త):*

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో మరణించిన సకినాల సుశీల కుటుంబానికి రఘునాథపురం తజమాజీ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్ శుక్రవారం 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కటకం గణేష్, బల్ల మహేష్, ఎలిగేటి మధు, వల్లల నరేష్, బొమ్మ నరేష్, గోలి కిరణ్, సకినల సతీష్, బొమ్మ వెంకటేష్ పాల్గొన్నారు.